# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 16-11-2022 RNI No.52865/93-Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 78 పేజీలు:6 వెల: రూ.1/-


## కృష్ణ పార్థివదేహానికి నివాళులర్పించిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 15సూపర్ స్టార్ కృష్ణ పార్థివదేహానికి తెలంగాణ మంత్రి కేటీఆర్ నివాళులర్పించారు. నానక్‌రాంగూడలోని విజయకృష్ణ నివాసానికి చేరుకున్న కేటీఆర్.. అక్కడ కృష్ణ భౌతికకాయం వద్ద పూలు ఉంచి అంజలి ఘటించారు. మహేష్ బాబు, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం అంత్యక్రియలకు సంబంధించిన ఏర్పాట్ల గురించి ఆరా తీశారు.

350కి పైగా సినిమాల్లో నటించిన కృష్ణ తెలుగు సినీ ప్రేక్షకుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని మంత్రి కేటీఆర్ అన్నారు. కేవలం నటుడిగానే కాకుండా దర్శకుడిగా, నిర్మాతగా తెలుగు సినీ రంగానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. తెలుగు సినిమా చరిత్రలో విభిన్న తరహా పాత్రలను పోషించడంతోపాటు, అద్భుతమైన సినిమాలను నిర్మించి తెలుగు సినిమా చరిత్రలో తనదైన స్థానాన్ని సృష్టించుకున్నారన్నారు. ఆయన మరణం తెలుగు చిత్ర పరిశ్రమకే కాకుండా.. ఘట్టమనేని కుటుంబ సభ్యులకు తీరని లోటన్నారు.

## ప్రభుత్వ లాంఛనాలతో కృష్ణ అంత్యక్రియలు

హైదరాబాద్, నవంబర్ 15 సినీనటుడు కృష్ణ పార్థివదేహానికి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఏర్పాట్లు చేయాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్‌కు సూచనలు చేశారు.

కృష్ణ అంత్యక్రియలు బుధవారం మధ్యాహ్నం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అభిమానుల సందర్శనార్థం ఇవాళ సాయంత్రం కృష్ణ భౌతికకాయాన్ని గచ్చిబౌలి స్టేడియానికి తరలించనున్నారు. అనంతరం అక్కడి నుంచి రేపు ఉదయం పద్మాలయ స్టూడియోస్‌కు తరలిస్తారు. కొన్ని ఆచార కార్యక్రమాలు పూర్తయ్యాక.. మధ్యాహ్నం మహాప్రస్థానంలో అంత్యక్రియలు పూర్తి చేయనున్నట్లు కృష్ణ సోదరుడు, నిర్మాత ఘట్టమనేని ఆదిశేషగిరి రావు తెలిపారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రి తలసాని



హైదరాబాద్ నవంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ):ప్రజల అవసరాలను గుర్తించి వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని తెలిపారు. మంగళవారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బల్కంపేట, పద్మారావు నగర్ లలో 3.69 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి 8 సంవత్సరాలలో నియోజకవర్గ పరిధిలో చేయడం జరిగిందని, అనేక సమస్యలను పరిష్కరించినట్లు చెప్పారు. కోట్లాది రూపాయలు ఖర్చుతో ప్రజలకు మౌలిక వసతులు, సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు.

## షెడ్యూల్ ప్రకారమే అసెంబ్లీ ఎన్నికలు : సీఎం కేసీఆర్

**-వంద శాతం మళ్లీ టీఆర్ఎస్‌దే అధికారం..**

**-ఎమ్మెల్యేలను మార్చే ప్రసక్తే లేదు..**

హైదరాబాద్ నవంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): : టీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికలపై స్పష్టత ఇచ్చారు. షెడ్యూల్ ప్రకారమే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని స్పష్టం చేశారు. ముందస్తు ఎన్నికలకు వెళ్లే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. పార్టీ శ్రేణులంతా ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం 3 గంటలకు సీఎం కేసీఆర్ అధ్యక్షతన ప్రారంభమైన ఈ సమావేశంలో అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధతతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశంపై చర్చించారు.

### వంద శాతం మళ్లీ టీఆర్ఎస్‌దే అధికారం..

సర్వేలన్నీ టీఆర్ఎస్‌కే అనుకూలంగా ఉన్నాయని కేసీఆర్ స్పష్టం చేశారు. వంద శాతం మళ్లీ టీఆర్ఎస్‌దే అధికారమని తేల్చిచెప్పారు. మునుగోడు తరహాలో పటిష్ట ఎన్నికల వ్యూహం తయారు చేయాలని పిలుపునిచ్చారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బాగా పని చేయాలి. అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. లబ్దిదారుల పూర్తి సమాచారం ఎమ్మెల్యేల వద్ద ఉండాలి. ఎమ్మెల్యేలు, కార్యకర్తలు నిత్యం ప్రజలతో మమేకం కావాలి. ప్రజలతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలి. టీఆర్ఎస్ కార్యకర్తల బలంతో ఓటర్లందరినీ చేరుకోవాలని కేసీఆర్ సూచించారు.

### ఎమ్మెల్యేలను మార్చే ప్రసక్తే లేదు..

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేలను మార్చే ప్రసక్తే లేదని కేసీఆర్ స్పష్టం చేశారు. మళ్లీ పాత వారికే టికెట్లు ఇస్తామని పేర్కొన్నారు. ఎన్నికలకు పది నెలల సమయమే ఉంది. పార్టీ శ్రేణులంతా ఎన్నికలకు సిద్ధం కావాలి. ప్రతి ఎమ్మెల్యే నిత్యం ప్రజలతో మాట్లాడాలి అని సూచించారు. ఏవైనా సమస్యలుంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని కేసీఆర్ సూచించారు.

### బీజేపీ నుంచి ఎదురయ్యే దాడిని సమర్థంగా తిప్పికొట్టాలి

బీజేపీ నుంచి ఎదురయ్యే దాడిని సమర్థంగా తిప్పికొట్టాలి. బీజేపీతో పోరాడాల్సిందేనని కేసీఆర్ చెప్పారు. ప్రభుత్వాలను కూలగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. మన దగ్గర కూడా ప్రయత్నించి అడ్డంగా దొరికారు. ఆ పార్టీ కుట్రలన్నింటినీ తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో చట్టం తన పని తాను చేస్తోందని తెలిపారు. సీబీఐ, ఈడీ దాడులకు

## చరిత్రలో నేటినిజం





(నవంబర్ 16 రామోజీరావు పుట్టిన రోజు...)

-రాధశ్రీ సెల్:9494481210

## చిల్లర రాజకీయాలు లేకుండా.. ఉద్విగ్న భావనతో తెలంగాణ అభివృద్ధి : సీఎం కేసీఆర్



హైదరాబాద్, నవంబర్ 15రాష్ట్రంలో ఏ పథకం తెచ్చినా ఈ.. ఆ ఊరు తేడా లేకుండా.. చిల్లర రాజకీయ వివక్షలు లేకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని సీఎం కేసీఆర్ అన్నారు. ప్రగతి భవన్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మెడికల్ కాలేజీలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. 'ప్రతి ఇంచు మనదే అని ఉద్విగ్నమైన భావనతో తెలంగాణను అభివృద్ధి చేస్తున్నాం. ఇందులో రూపంగానే కనిపించేది మిషన్ భగీరథ. దీంతో ప్రతి ఇంటికి నీరు వస్తుంది. మిషన్ కాకతీయతో ప్రతి ఊరి చెరువు బాగుడుపతది. ఒకే నియోజకవర్గం, గిరిజన ప్రాంతాలైన ములుగు, భూపాలపల్లి జిల్లాలకు వెలుగులు రావాలని మెడికల్ కాలేజీలు మంజూరు చేశాం. ప్రతి జిల్లాకు వస్తే.. మారుమూల ప్రాంతాల్లోని వారికి మంచి అవకాశాలు వస్తాయి, బాగుంటుంది. గతంలో విపత్కర పరిస్థితులు చూశాం. కరోనా సమయంలో ప్రపంచమంతా గజగజ వణికిపోయింది. ప్రపంచాన్నే శాసించే స్థాయిలో ఉన్న అమెరికాలో లక్షాది మంది వైద్యసదుపాయాలు కొరవడి మృత్యువాతపడడం కళ్లారా చూశాం. మనం కూడా నష్టపోయాం' అన్నారు.

'రాబోయే రోజుల్లో అనేక రకాల వైరస్‌లు పట్టిపీడిస్తాయని కరోనా సమయంలో ఎంటమాలజిస్ట్‌లు చెప్పారు. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఏ రాష్ట్రంలో, దేశంలో వైద్య వ్యవస్థ పటిష్టంగా వాళ్లకు తక్కువ నష్టాలు సంభవిస్తాయ్. ఎక్కడ లోపభూయిష్టంగా ఉంటుందో ఎక్కువ నష్టాలు వచ్చి.. మానవ సంపద నష్టపోతదని ఎంటమాలజిస్ట్‌లు చెప్పారు. ఆర్థికవనరులు, అన్ని రకాల వనరులను పెంచుకుంటూ దేశానికే మార్గదర్శకంగా, అభ్యుదయపథంలో పురోగమిస్తున్న తెలంగాణ రాష్ట్రానికి మహమ్మారులు, వైరస్‌ల బెడద రావొద్దని, మీరంతా విద్యావంతులై అద్భుతంగా ప్రజలను కాపాడి, విద్య పనికి రావాలని, ముందుకెళ్లాలన్నారు. వైద్య విధానం పటిష్టవంతమై ఎలాంటి వైరస్‌లు, కరోనాలాంటి మహమ్మారులు వచ్చినా అందరికీ రక్షణగా ఉండే గొప్ప వైద్య కవచాన్ని విద్యార్థుల రూపంలో చేసుకోవాలని బృహత్ ప్రయత్నానికి శ్రీకారం చుట్టాం. గొప్ప ఆశయంతో సామాజిక భద్రత, సమాజ శ్రేయస్సు, ముఖ్యంగా పేదల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వేలకోట్లు పెట్టుబడి పెడుతూ ప్రభుత్వం మెడికల్ కాలేజీలు నిర్మిస్తుంది' అన్నారు.

### తెలంగాణను దేశం అనుకరించే స్థాయికి ఎదగడం సంతోషం..

'భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి, ఆరోగ్య పరిరక్షణకు, ఎలాంటి పరిస్థితులు ఎదురైనా విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నా. ఏ సమస్యలు వచ్చినా మంత్రిని సంప్రదించి కళాశాలల్లో లోపం లేకుండా ముందుకు తీసుకెళ్లాలి. మనం తీసుకున్న పాలసీని దేశం అనుసరిస్తుంది. వైద్యరంగంలో తెలంగాణను అనుకరించే పద్ధతికి రాష్ట్రం ఎదగడం సంతోషంగా ఉంది. ఇదే స్ఫూర్తితో బోధనా సిబ్బంది, కళాశాలల యాజమాన్యం పూర్తి తదేక దీక్షతో వైద్య విద్య కార్యక్రమాన్ని కొనసాగించాలి. విద్యార్థులు సంపాదించే జ్ఞానం తెలంగాణ ఆరోగ్య సంరక్షణకు ఉపయోగపడాలి. ఇంకా ఎన్ని వందల కోట్లైనా వెచ్చిందేకు సిద్ధంగా ఉన్నాం.

ప్రజల ఆరోగ్య రక్షణ ప్రభుత్వ బాధ్యత, ఇందుకు ఎంత ఖర్చయినా వెచ్చించేందుకు వెనుకాడం. పారామెడికల్ కాలేజీల్లో వెంటనే కోర్సులను ప్రారంభించాలని చూడాలని మంత్రిని కోరుతున్నా. అందరికీ అవకాశాలు వచ్చేలా పారామెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలి. ఎలాంటి లోటుపాట్లు లేకుండా మంత్రి, సీనియర్ అధికారులు పర్యవేక్షించాలి. ప్రధాన కళాశాల భవనాలు నిర్మాణంలో వేగంగా పూర్తి చేయాలి. అందరూ సమన్వయంతో పని చేసి వైద్య, విద్యారంగంలో మంచి పేరును తెచ్చేలా ముందుకు వెళ్లాలి. భారతదేశంలో చరిత్రలో ఒక్క రాష్ట్రంలో, ఇంత తక్కువ సమయంలో ఒకే రోజు ఎనిమిది మెడికల్ కాలేజీలు ప్రారంభం కావడం అరుదైన సందర్భం' అని సీఎం పేర్కొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన విద్యార్తులంతా వోటర్ గా నమోదు చేసుకోవాలి- జిల్లా అదనపు కలెక్టర్, జి.రమేష్

మెదక్, నవంబర్ 15: నేటినిజం (ప్రతినిధి): నేడు స్వీప్ మెదక్ జిల్లా ఆద్వర్యంలో ప్రధాన ఎన్నికల అధికారి, తెలంగాణ గారి అదేశాల మేరకు నిర్వహించినా వోటర్ నమోదు – అవగాహన కార్యక్రమములో భాగంగా అన్ని కళాశాలల ప్రిన్సిపాల్ లకు వోటర్ నమోదు మరియూ ఆధార్ అనుసంధానము పై అవగాహన కార్యక్రమము ఏర్పాటి చేయనైనది. ఇట్టి కార్యక్రమములో ముఖ్య అతిధిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ జి. రమేష్ గారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన అందరి విద్యార్థుల సమాచారం సేకరించి వోటర్ లు గా నమోదు అయ్యేటట్టు అవగాహన కల్పించాలని అన్నారు. విద్యార్థులంతా వోటర్ హెల్ప్ లైన్ ఆప్ ఎన్.వి.ఎస్.పి. పోర్టల్ ద్వారా ఆన్ లైన్ పద్ధతిలో కుడా వోటర్ గా నమోదు చేసుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమములో స్వీప్ నోడల్ అధికారి, రాజి రెడ్డి, ఇంటర్ మీడియట్ నోడల్ అధికారి సత్యనారాయణ, జిల్లా ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీనివాస్ మరియూ వివిధ కళాశాలల ప్రిన్స్ పల్స్

# తెలంగాణ చరిత్రలో ఇదో సువర్ణ అధ్యాయం

**-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏడు మెడికల్ కాలేజీకు సిఎం కెసిఆర్ ప్రారంభోత్సవం**

హైదరాబాద్ నవంబర్ 15 (ఎక్స్ ప్రేస్స్ న్యూస్ );రాష్ట్రంలో కొత్తగా నిర్మించిన ఏడు మెడికల్ కాలేజీకు రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్‌రావు ప్రారంభోత్సవం చేశారు. మంచిర్యాల, రామగుండం, జగిత్యాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, మహబూబాబాద్, కొత్తగూడెం, సంగారెడ్డి మెడికల్ కాలేజీని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం మాట్లాడుతూ 'తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఇదో సువర్ణ అధ్యాయం. ఒకనాడు అనేక సమస్యలతో తాగు, సాగునీటికి, కరెంటు, మెడికల్ సీట్లు, ఇంజినీరింగ్ సీట్లకు ఎన్నో రకాల అవస్థలుపడ్డ తెలంగాణ ప్రాంతం స్వరాష్ట్రమై అద్భుతంగా ఆత్మగౌరవంతో బతుకుతూ దేశానికే మార్గదర్శకమైనటువంటి అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతూ ముందుకెళ్తున్నాం. మనం ఇవాళ ఎనిమిది కళాశాలలను ప్రారంభించుకోవడం అందరికీ గర్వకారణం' అన్నారు. 'గతంలోనే మనం ప్రభుత్వరంగంలో నాలుగు కళాశాలను స్థాపించుకున్నాం. మహబూబ్‌నగర్, సిద్ధిపేట, నల్గొండ, సూర్యాపేటలో గతంలో నాలుగు ప్రారంభించాం. అవన్నీ మెడికల్ ఎడ్యుకేషన్ విజయవంతంగా నిర్వహిస్తున్నది. ఇవాళ మంచిర్యాల, రామగుండం, జగిత్యాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, మహబూబాబాద్, కొత్తగూడెం, సంగారెడ్డిలో ప్రారంభించుకుంటున్నాం.

మహబూబాబాద్, వనపర్తిలాంటి మారుమూన ప్రాంతాల్లో ప్రభుత్వ కళాశాలలు, వైద్య కళాశాలలు వస్తాయని ఎవరూ కలలో ఊహించలేదు. వీటన్నింటికి కారణం సొంతరాష్ట్రం ఏర్పాటుకావడం. సొంత ఏర్పాటుతో ఉద్యమకారులుగా పని చేసిన బిడ్డలే తెలంగాణ పరిపాలనా సారథ్యం స్వీకరించడం, అందులో ప్రముఖ ఉద్యమకారుడు, మంత్రి హరీశ్‌రావు వైద్యారోగ్యశాఖను నిర్వహిస్తూ కళాశాలలను తీసుకువచ్చేందుకు చేసిన కృషి అపూరవమైంది. మంత్రి హరీశ్‌రావును అభినందిస్తున్నాను. మంత్రికి పూర్తిగా సహకరించిన సీఎస్, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ రమేశ్‌రెడ్డి, ఇతర వైద్య శాఖల అధికారులు, సిబ్బంది అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్న. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ రావాలని మనం సంకల్పించుకున్నాం' అన్నారు. 'ప్రభుత్వరంగంలో వచ్చే మెడికల్ కాలేజీ సంఖ్య 17కు పెరిగింది. జిల్లాల కవరేజీ స్తే 16కు వచ్చాం. ఇంకో 17 జిల్లాల్లో మెడికల్ కాలేజీలో ప్రారంభించుకోవాల్సి ఉంది. రాబోయే రోజుల్లో విశేష కృషి చేసి పూర్తి చేస్తాం. ఈ ఏడాది, వచ్చే సంవత్సరం 17 కాలేజీలను ప్రారంభించుకుందాం. భగవంతుడు మన్నిస్తే నేనే వాటికి ప్రారంభోత్సవం చేస్తే. గతంలో 850 మెడికల్ సీట్లు ప్రభుత్వ కాలేజీల్లో ఉండేవి. ప్రస్తుతం ఎకాఎకీన 2,790 సీట్లకు పెరిగింది. ఇప్పటి వరకు దాదాపు నాలుగు రెట్లు సీట్లు పెరుగడం సంతోషం. పీజీ సీట్లు, సూపర్ స్పెషాలిటీ సీట్లు గతంలో పోలిస్తే గణనీయంగా పెంచుకోగలిగాం.

గతంలో కేవలంలో రాష్ట్రంలో 515 పీజీ సీట్లు ఉంటే.. ఇప్పుడు 1180 సీట్లు అందుబాటులోకి వచ్చేవి. గతంలో సూపర్ స్పెషాలిటీ సీట్లు 70 మాత్రమే ఉంటే.. ప్రస్తుతం 152 వరకు అందుబాటులోకి వచ్చాయి. సీట్ల పెంపుతో విద్యార్థులకు మంచి అవకాశం దొరుకుతున్నాయి' అన్నారు. 'రెసిడెన్షియల్ కళాశాలల నుంచి వస్తున్న రత్నాల్లాంటి, వజ్రాలంటి విద్యార్థులు నీట్‌లో సీట్లు సాధిస్తున్నారు. ముఖ్యంగా దళిత, గిరిజన, బడుగు బలహీన బీసీ, మైనారిటీ వర్గాల పిల్లలకు ఇదో మంచి అవకాశం. ఇందుకు కృషి చేసిన రమేశ్‌రెడ్డికి, అధికారులకు ధన్యవాదాలు. మెడికల్ సిబ్బంది, జనాభా నిష్పత్తికి సరితూగే డాక్టర్లు ఉండడం ఎంత అవసరమో దానికి తగు రీతిలో పారామెడికల్ సిబ్బంది, రెడియాలజిస్ట్‌లు, ల్యాబ్ టెక్నీషన్లు తదితర వైద్య సహాయక సిబ్బంది తగుమోతాదులో ఉండాలి. దాన్ని కూడా నిర్లక్ష్యం చేకుండా ఉండాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. సిబ్బంది నియామకానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 33 జిల్లాల్లోని మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కళాశాలలు యూనిఫాంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. మిగతా పారామెడికల్ కోర్సులు అన్ని చోట్ల పెట్టకపోయినా.. వరంగల్ లాంటి ప్రముఖ ప్రాంతాలు, ఇతర ప్రాంతాల్లో ఒక్కో ప్రాంతంలో ఒక్క కోర్సు ఉండేలా చర్యలు తీసుకుంటాం. తెలంగాణలో ఏ మారుమూల అయినా మనదే. యావత్ తెలంగాణ అభ్యుదయం జరగాలి' అన్నారు.

# ప్రజల వద్దకే వైద్యం: మంత్రి నిరంజన్ రెడ్డి




హైదరాబాద్ నవంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ముఖ్యమంత్రి కేసీఆర్ గారి చేతుల మీదుగా వనపర్తి వైద్యకళాశాలతో పాటు రాష్ట్రంలోని మొత్తం ఎనిమిది కళాశాలల వర్చువల్ ప్రారంభోత్సవాన్ని హైదరాబాద్ మంత్రుల నివాస సముదాయంలోని తన నివాసం నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తిలకించారు.ప్రజల వద్దకే వైద్యం, అందుబాటులో వైద్య విద్యముఖ్యమంత్రి కేసీఆర్ గారి చేతుల మీదుగా ఒకేసారి ఎనిమిది వైద్యకళాశాలల తరగతుల ప్రారంభం దేశ చరిత్రలో నూతన అధ్యాయం రాబోయేకాలంలో హైదరాబాద్ లో అందే వైద్యసేవలు జిల్లా కేంద్రాలలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వం లక్ష్యం అన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల బలోపేతం, నూతనంగా రాష్ట్రంలో 100 డయాలసిస్ కేంద్రాల ఏర్పాటు ప్రజల ఆరోగ్యం పట్ల తెలంగాణ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాలతో అందుబాటులోకి వైద్యుల సేవలుస్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తర్వాత కూడా వైద్య విద్య కోసం విదేశాలకు వెళ్లాల్సిన పరిస్థితులు ఉండడం దురదృష్టకరంకేసీఆర్ కిట్ తో సాధారణ ప్రసవాలకు ప్రోత్సాహంఅమ్మవడితో ఆడబిడ్డలు, శిశువుల ఆరోగ్యానికి భరోసా

ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని మిషన్ భగీరథ పథకం కింద ప్రజలందరికీ సురక్షిత తాగునీరు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తాగునీటి సరఫరా ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టికి తార్కాణం ముఖ్యమంత్రి కేసీఆర్ గారి చేతుల మీదుగా వనపర్తి వైద్యకళాశాలతో పాటు రాష్ట్రంలోని మొత్తం ఎనిమిది కళాశాలల వర్చువల్ ప్రారంభోత్సవాన్ని హైదరాబాద్ మంత్రుల నివాస సముదాయంలోని తన నివాసం నుండి తిలకించిన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తిలో వైద్య కళాశాల తరగతులు ప్రారంభమైన నేపథ్యంలో మంత్రి గారికి శుభాకాంక్షలు తెలిపిన మహబూబ్ నగర్ డీసీసీబీ చైర్మన్ నిజాంపాష, జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా రాజకీయ శిక్షణా తరగతుల కమిటీ చైర్మన్ మెంటెపల్లి పురుషోత్తం రెడ్డి, జడ్పీటీసీ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ స్టార్ కృష్ణ ఇక లేరు.. విషాదంలో సినీ పరిశ్రమ



హైదరాబాద్, నవంబర్ 15 సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ (80) ఇక లేరు. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన ఉదయం 4.10 గంటలకు కాంటినెంటల్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. కార్డియాక్ అరెస్టుతో బాధపడుతున్న ఆయనను కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆయన కన్నుమూశారు. సూపర్ స్టార్ కృష్ణ 1942 మే 31 గుంటూరు జిల్లా బుర్రిపాలెంలో జన్మించారు. కృష్ణ అసలు పేరు ఘట్టమనేని శివరామకృష్ణమూర్తి. 1964కు ముందు పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసిన కృష్ణకు 1964–65లో హీరోగా నటించిన తొలి సినిమా తేనెమనసులు.

అలా మొదలైన ఆయన సినీ ప్రస్థానం నాలుగు దశాబ్దాలకుపైగా సాగింది. సినీ కెరీర్‌లో 340 పైచిలుకు సినిమాల్లో ప్రధాన పాత్రలో నటించారు. 1970లో నిర్మాణ సంస్థను ప్రారంభించి పద్మాలయా సంస్థ ద్వారా పలు విజయవంతమైన చలన చిత్రాలు తెరకెక్కించారు. 1983లో ప్రభుత్వ సహకారంతో సొంతంగా పద్మాలయా స్టూడియోను హైదరాబాద్‌లో నెలకొల్పారు. దర్శకుడిగానూ 16 సినిమాలు తెరకెక్కించారు.

కృష్ణ నటించిన పలు సినిమాలు తెలుగులో కొత్త సాంకేతికతను, జానర్లను పరిచయం చేశారు. తెలుగులో తొలి జేమ్స్‌బాండ్ సినిమా (గూఢచారి 116), తొలి కౌబాయ్ సినిమా (మోసగాళ్లకు మోసగాడు), తొలి ఫుల్‌స్కోప్ సినిమా (అల్లూరి సీతారామరాజు), తొలి 70 ఎంఎం సినిమా (సింహాసనం) వంటివి కృష్ణ నటించిన సినిమాలే. వీటితో పాటుగా పండంటి కాపురం, దేవుడు చేసిన మనుషులు, పాడిపంటలు, ఈనాడు, అగ్నిపర్వతం వంటి సూపర్ హిట్ చిత్రాలున్నాయి. 1964 నుంచి 1995 వరకు కృష్ణ సగటున పదేళ్ళకు వంద సినిమాలు, అంటే ఏడాదికి 10 సినిమాల చొప్పున 300 సినిమాల్లో నటించారు. మూడు షిప్టులు చొప్పున వేగంగా సినిమాలు పూర్తి చేసేవారు.

### సినిమాల్లోకి ఇలా..

బీఏ చదువుతున్న రోజుల్లో ఏలూరులో అక్కినేని నాగేశ్వరరావుకు జరిగిన సన్మానం, ప్రజాదరణ చూసి సినిమా రంగంలోకి రావాలని కృష్ణ నిర్ణయించుకున్నారు. అలా తండ్రిని వద్ద తన కోరికను వ్యక్తం చేసి.. ఆయన అనుమతితో చెన్నైకి చేరుకున్నారు.

తాను ఆశించిన స్థాయిలో ప్రజాదరణ సాధించగలిగారు. కృష్ణకు రికార్డు స్థాయిలో 2500 అభిమాన సంఘాలు ఉండేవి. అతను అత్యున్నత దశలో ఉండగా ఒక సినిమా శతదినోత్సవానికి ఆంధ్రప్రదేశ్ నుంచి మద్రాసుకు 30వేల మంది అభిమానులు స్వచ్ఛందంగా 400 బస్సుల్లో తరలివచ్చారంటే ఆయనకున్న క్రేజ్ ఎంటో తెలిసిపోతుంది.

సూపర్ స్టార్‌కు ఫిల్మ్‌ఫేర్ సౌత్ జీవిత సాఫల్య పురస్కారం (1997), ఎన్టీఆర్ జాతీయ పురస్కారం (2003), ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ (2008), పద్మభూషణ్ పురస్కారం (2009) వరించాయి. 1989లో ఏలూరు నియోజకవర్గం నుంచి లోక్‌సభ సభ్యునిగా గెలుపొందాడు.

### కుటుంబం..

కృష్ణ–ఇందిరాదేవి దంపతులకు ఐదుగురు సంతానం. కుమారులు రమేశ్ బాబు, మహేశ్ బాబు, కుమార్తెలు పద్మావతి, మంజుల, ప్రియదర్శిని. కాగా, విజయనిర్మలను రెండో వివాహం చేసుకున్నారు. కృష్ణ పెద్ద కుమారుడు రమేశ్ బాబు ఈ ఏడాది జనవరిలో అనారోగ్యంతో కన్నుమూశారు. మరోవైపు కృష్ణ సతీమణి ఇందిరాదేవి కూడా ఇటీవలే కన్నుమూశారు.

## గొప్ప మిత్రుడిని కోల్పోయాను.. కృష్ణ భౌతిక కాయానికి సీఎం కేసీఆర్ నివాళులు..!



హైదరాబాద్, నవంబర్ 15 సూపర్ స్టార్ కృష్ణ భౌతిక కాయానికి సీఎం కేసీఆర్ నివాళులు అర్పించారు. నానక్‌రామ్ గూడలోని విజయ్ కృష్ణ నివాసానికి చేరుకున్న కేసీఆర్.. అక్కడ కృష్ణ పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం మహేష్ బాబును ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించాడు. అనంతరం సీఎం కేసీఆర్ మీడియాతో మాట్లాడారు.

మన తెలుగు చలన చిత్ర రంగంలో సుప్రసిద్ద నటుడు కృష్ణ గారు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం. వ్యక్తి గతంగా నేను గొప్ప మిత్రుడిని కోల్పోయాను అని అన్నారు. ఈ ఇంటికి వారి ఆతిథ్యం మేరకు చాలా సార్లు వచ్చాను. ఆయన చాలా ముక్కుసూటిగా మాట్లాడే మనిషి, అలాగే మంచి విలక్షణమైన నటుడు. పార్లమెంట్ సభ్యుడుగా దేశానికి సేవ కూడా చేశారని కొనియాడారు. అల్లూరి సీతారామరాజు సినిమా చాలా బావుందన్నప్పుడు ఆయన నవ్వారని చెప్పారు. కేసీఆర్ గారు మీరు కూడా సినిమాలు చూస్తారా? అని కృష్ణ గారు అన్నారని తెలిపారు. అల్లూరి సీతారామ రాజు సినిమా చాలా సార్లు చూశాను అని చెప్పానిట్లు సీఎం కేసీఆర్ అన్నారు. అటువంటి మంచి దేశ భక్తిని ఉద్బోదించేటువంటి గొప్ప సందేశాత్మక చిత్రం నిర్మించారు కాబట్టి.. తెలంగాణ ప్రభుత్వం అధికార లాంఛనాలతో వారి అంత్యక్రియలు నిర్వహించాలని ఆదేశాలు జారిచేసింది. ఏదేమైనప్పటికి ఒక మంచి మిత్రుడిని కోల్పోయాను. ఈ సందర్భంగా కృష్ణ గారి కుటుంబానికి దుఃఖాన్ని భరించే శక్తిని ప్రసాదించాలని దేవుడిని కోరుకుంటున్నానని అన్నారు.

## సూపర్‌స్టార్ కృష్ణకు శ్రద్ధాంజలి ఘటించిన మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్, నవంబర్ 15 ప్రముఖ నటుడు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత, సూపర్‌స్టార్ కృష్ణకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శ్రద్ధాంజలి ఘటించారు.కృష్ణ పార్థివదేహంపై పుష్ప గుచ్ఛాన్ని ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం కృష్ణ కుటుంబసభ్యులు మహేష్ బాబు, గల్లా జయదేవ్, సుధీర్ బాబు తదితరులను మంత్రి పరామర్శించారు. వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆ తర్వాత మంత్రి మాట్లాడుతూ.. నటుడు కృష్ణ మరణం తెలుగు సినీ పరిశ్రమకు తీరని లోటు అని పేర్కొన్నారు. 350కి పైగా సినిమాలలో నటించిన అగ్రశ్రేణి నటుడు కృష్ణ అని గుర్తుచేశారు.తెలుగు సినిమా పరిశ్రమలో అనేక ప్రయోగాలతో ఆయన నూతన ఒరవడిని సృష్టించారని చెప్పారు.తెలుగు సినిమా పరిశ్రమకు 50 ఏండ్ల పాటు సేవలు అందించిన కృష్ణ.. ప్రేక్షకుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.కృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నానని మంత్రి ఎర్రబెల్లి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వెంబడి మాజీ ఎంపీ, ప్రముఖ నటుడు మురళీ మోహన్, త్రివిక్రమ్, బోయపాటి శ్రీను, మెహర్ రమేష్ తదతరులు ఉన్నారు.

# ఆహార అభద్రత చట్రంలో 'బాల'భారతం..!

భారతదేశంలో గత రెండు దశాబ్దాలుగా పేదరికం 21 శాతం తగ్గడం, శిశు మరణాలు సగానికి పైగా తగ్గడం, 80 శాతానికి పైగా గర్భిణుల ప్రసవాలు ఆసుపత్రుల్లో జరగడం, 2 మిలియన్ల పిల్లలు బడులకు దూరమైపోవడం వంటి విభిన్న వాస్తవాలు బయట పడ్డాయి. దీనికి తోడుగా నిన్నటి కోవిడ్-19 కల్లోలం కారణంగా ఉద్భవించిన సామాజిక ఆర్థిక ప్రభావంతో అదనంగా 6.7 మిలియన్ల 5 ఏండ్ల లోపు బాలలు ప్రమాదకర పోషకాహార లోపంతో బాధపడుతున్నారని, సగానికి పైగా బాలల మరణాలు నమోదు అవుతున్నాయని 'యూనిసెఫ్ నివేదిక' కఠిన వాస్తవాలను వెల్లడించడం విచారకరం. ప్రతి ముగ్గురు బాలల్లో ఒక్కరు తీవ్ర పోషకాహారలోపంతో బాధ పడుతున్నారు. పోషకాహారలోపంతో బాధపడుతున్న బాలలకు కరోనా లాంటి అనేక అంటువ్యాధులు తొందరగా సోకుతాయని తెలుపుతున్నారు. కడుపేదరికం, పని దొరక్క పోవడం, ఆహార అభద్రత కారణాలు బాలల ఆరోగ్యంపై విష ప్రభావాన్ని చూపిస్తున్నాయి. నేడు ఉక్రెయిన్ రష్యా యుద్ధం కొనసాగుతున్న సమయంలో అత్యవసర పోషకాహార సరఫరా వ్యవస్థలు దెబ్బతిని, ధరలు పెరగడంతో బాలలు కనీస పోషకాహారానికి దూరం అవుతూ, తీవ్ర పోషకాహారలోప స్థితితో 38.4 శాతం బాలల శారీరక అభివృద్ధి ఆగిపోయిన కారణంగా వయస్సు కన్న అతి తక్కువ ఎత్తుతో (స్టంటింగ్) పొట్టి వాళ్ళలా మారుతున్నారని కూడా గుర్తించారు.

("జాతీయ బాలల దినోత్సవం" సందర్భంగా)

భ్రూణహత్యల దురాచారం:

మన దేశంలో మగ శిశువుల కన్న ఆడ శిశు మరణాలు ఎక్కువగా నమోదు కావడం బాధాకరం. దీని కారణంగా మగ ఆడ పిల్లల నిష్పత్తి 1000:900 ఉండడం ప్రకృతి విరుద్ధమని తెలుసుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా 5 ఏండ్ల లోపు మగ బాలలు 7 శాతం మరణిస్తే, మన ఇండియాలో 11 శాతం ఆడ బిడ్డలు మరణిస్తున్నారు. గ్రామీణ, పట్టణ మురికివాడలు, యస్‌సి, యస్‌టి, పేద కుటుంబాలకు చెందిన పిల్లల్లో పోషకాహారలోపం, ఆరోగ్య వసతుల లేమి, బాల్యవివాహాలు, పాఠశాలలకు పిల్లలు దూరమవడం, పరిసరాలతో పాటు వ్యక్తిగత అపరిశుభ్రత, సురక్షిత త్రాగునీరు లేకపోవడం లాంటి సమస్యలు చుట్టు ముట్టుతున్నాయి. దేశ కౌమారదశ (10 – 19 ఏండ్ల) పిల్లల జనాభా 253 మిలియన్లు ఉన్నారు. బాల్యవివాహాలు చేసుకున్న కూతుర్ల సంఖ్యలో ప్రపంచ దేశాల్లో భారత్ 4వ స్థానంలో ఉంది. వీరిలో అనారోగ్యం, చిన్నతనంలోనే తల్లి కావడం, పోషకాహారం అందకపోవడం, ఆర్థిక వెనుకబాటుతనం, బలహీన సంతానం ఉండటం వంటి సమస్యలు వెన్నాడుతాయి. కౌమారదశ బాలికల్లో 54 శాతం, బాలురలో 30 శాతం రక్తహీనతతో సతమతం అవుతున్నారు. మన దేశంలో 60-90 శాతం బాలికలు ఏదో ఒక సందర్భంలో లైంగిక అత్యాచారాలు, హింసలు లేదా వేధింపులను అనుభవిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 189 దేశాల మానవ అభివృద్ధి సూచిక జాబితాలో ఇండియా 130వ స్థానంలో ఉన్నది. భారతదేశ భాగ్యవిధాతలుగా ఎదగాల్సిన బాలలు ఆహారకొరత, పోషకాహారలోపం, అనారోగ్యం, అవిద్య, బాలకార్మిక వ్యవస్థ, బాలల లైంగిక వేధింపులు, బాల్యవివాహాలు లాంటి తీవ్ర సమస్యలతో సంసారం చేస్తున్నారు.

కరోనా విపత్తు, ఉక్రెయిన్-రష్యా యుద్ధ ప్రభావాలు:

కరోనాకు ముందు ప్రపంచవ్యాప్తంగా 47 మిలియన్ల బాలలు పోషకాహార (వేస్టింగ్) సమస్యలతో సహజీవనం చేస్తే, తదనంతర కరోనా విపత్తు తరువాత యుద్ధ కాలంలో వారి సంఖ్య 54 మిలియన్లకు చేరడం మె?దటిసారి ఈ మిలినియంలో జరిగింది. కరోనా వ్యాప్తితో పేద దేశాలలోని పోషకాహార లోపంతో బాధపడుతున్న 5 సంవత్సరాల లోపు బాలల సంఖ్య 14.3 శాతం పెరిగిందని గుర్తించారు. దీని పర్యవసానంగా సగానికి పైగా బాలలు పోషకాహారలోపంతో మరణిస్తున్నారని అనుమానిస్తున్నారు. విశ్వవ్యాప్తంగా 250 మిలియన్ల బాలలకు విటమిన్-ఏ అందలేదని, దాదాపు 25 శాతం వరకు పోషకాహార లోపం పెరిగిందని తేల్చారు. వీటి ఫలితంగా 1.28 లక్షల అదనపు బాలల మరణాలు జరుగవచ్చని విశ్లేషించారు. గర్భిణి స్త్రీలకు అందవలసిన సమతుల పోషకాహారం అందక పోవడం కూడా పరిస్థితి తీవ్రతను మరింత జటిలం చేస్తుందని నివేదిక తెలుపుతోంది. బాలలకు జీవించడం, శారీరకంగా మానసికంగా ఎదగడం, వేధింపుల నుండి రక్షణ పొందడం, అభివృద్ధిలో పాలుపంచుకోవడమనేవి రాజ్యాంగ హక్కులని గుర్తించింది. ఆకలి, అకాలమరణాలు, అత్యాచారాలు, బాలకార్మిక దురాచారం, విద్య, పోషకాహారం లాంటి సవాళ్ళను దేశం సమర్థవంతంగా ఎదుర్కోవలసి ఉంది. మన దేశంలో 2012-17 మధ్య కాలంలో 2.43 లక్షల బాలికలు/ మహిళలు కనబడకుండా పోయారు.

మన కర్తవ్యం ఏమిటి ?

నేడు ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం పెరగడంతో పాటు డాలర్ బలపడడం కారణంగా రేపటి పౌరుల పోషకాహార హక్కులను కాపాడేందుకు ఆయాదేశాల ప్రభుత్వాలు, సామాన్య ప్రజలు, స్వచ్ఛంధ సంస్థలు, దాతలు వెంటనే స్పందించాల్సిన సమయమిది. ఆహార ఉత్పత్తి రంగాలను ప్రోత్సాహించడం, ఆహార సరఫరా నియంత్రణ, తల్లిపాల రక్షణ, బాలలతో పాటు తల్లులకు సమతుల ఆహార లభ్యతలను కాపాడాల్సి ఉంది. బాలల్లో పోషకాహార లోపాల్ని గుర్తించి తగు చర్యలు తీసుకోవడం, పేద కుటుంబాలకు ఆహారాన్ని ఇంటి వద్దనే పంపిణి చేయడం, పాఠశాలల్లో సురక్షిత మధ్యాహ్న భోజనం కల్పించడం లాంటి అంశాలలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యూనిసెఫ్ ప్రణాళిక ప్రకారం కోవిడ్-19, యుద్ధాల ధాటిని తట్టుకుంటున్న విశ్వమానవాళి, ముఖ్యంగా ఐదేళ్ల లోపు బాలలను రక్షించుకోవడానికి రెస్పాండ్(స్పందించు), రికవర్(క్షేమంగా బయటపడడం) మరియు రీఇమేజిన్(తిరిగి రూపాన్నివ్వడం) అనబడే త్రిసుత్రాలను ప్రతిపాదించారు. సమస్య జటిలం కాక పూర్వమే తగు చర్యలు తీసుకోవడం, సమస్యలతో సతమతమవుతున్న వారిని రక్షించుకోవడం మరియు బయట పడిన వారిని సంరక్షించుకోవడం అనే విషయాలకు కట్టుబడి బాలలను మరియు తల్లులను ఆరోగ్యవంతులుగా చూసుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉందని నమ్ముదాం. రేపటి తరాన్ని పువ్వుల్లో పెట్టుకొని పెంచుకుంటూ, ఆరోగ్యకర యువభారతాన్ని నిర్మించుకుందాం.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# గిరిజన వీరుడు బిర్సా ముండాకు బండి సంజయ్ కుమార్ ఘన నివాళి

హైదరాబాద్ నవంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ (); గిరిజన వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా ఆ మహా వీరుడికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఘన నివాళి అర్పించారు.బ్రిటిషు పాలకులపై తిరుగుబావుటా ఎగరేసి గిరిజన జాతిని ఏకం చేస్తూ అనేక పోరాటాలకు సారథ్యం వహించిన యోధుడు బిర్సా ముండా అని కొనియాడారు. అతి పిన్న వయసులోనే (24 ఏళ్లకే) జైలులో మరణించినప్పటికీ గిరిజనులందరినీ ఏకం చేస్తూ బిర్సాముండా సాగించిన వీరోచిత పోరాటాలు భారతదేశ స్వాతంత్ర్యానికి ప్రేరణగా నిలిచాయన్నారు. బిర్సాముండా గౌరవార్థం భారత పార్లమెంటులోని సెంట్రల్ హాల్లో చిత్రపటాన్ని ఏర్పాటు చేయడంతోపాటు ఆయన స్మారకార్థం మ్యూజియంను నిర్మించారని పేర్కొన్నారు. గిరిజన వీరుడు బిర్సా ముండా పోరాటాలను స్మరిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని బీజేపీ ప్రభుత్వం నవంబర్ 15 న 'జనజాతీయ గౌరవ్ దివస్'గా నిర్వహిస్తూ ఆయనకు ఘనమైన నివాళి అర్పిస్తోంది. బిర్సాముండా పోరాటాలు నేటి తరానికి ఆదర్శనీయం. ఆయన స్ఫూర్తితో తెలంగాణలోని గిరిజనులంతా తమ హక్కుల సాధనకు ఐక్య పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

# గ్రంథాలయాలను పాఠకులు సద్వినియోగం చేసుకోవాలి

## -జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోవూరి సత్యనారాయణ గౌడ్



సంగారెడ్డి నవంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: సదాశివపేట మండలంలో సదాశివపేట గ్రాడ్యుయేట్ ఫారం ఆధ్వర్యంలో గ్రంథాలయం యొక్క ఆవశ్యకతను పాఠకులకు తెలియజేయుటకు ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ హాజరై గ్రంథాలయం పాఠకుల యొక్క మూలధనమని అట్టి మూలధనమైన విద్యను మరియు మెరుగైన వసతులను సద్వినియోగం చేసుకోవాలని అందుకు రాష్ట్ర ప్రభుత్వం పాఠకులు కోరిన విధంగా అనుగుణంగా వసతులు కల్పించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఈ యొక్క గ్రంథాలయ విద్యాజ్యోతిలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠకులు కోరిన విధంగా సంపూర్ణంగా వసతులతో ఏర్పాట్లు అయ్యేవరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం సదాశివపేట గ్రాడ్యుయేట్ అసోసియేషన్ పోరాటాలకు అండగా ఉంటూ విధిని నెరవేరుస్తుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సదాశివపేట గ్రాడ్యుయేట్ అసోసియేషన్ విశాల్ తన విలువైన సందేశాన్ని తెలియజేస్తూ పాఠకులకు ఇట్టి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పట్టబద్రులు ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, మహేష్, పరమేష్, నర్సింలు మరియు పాఠకులు పాల్గొన్నారు.

# డీఈడీ కాలేజీల గుర్తింపు రద్దు జీవోను కొట్టేసిన హైకోర్టు

అమరావతి నవంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: డీఈడీ కాలేజీల గుర్తింపు రద్దుపై హైకోర్టు లో ఏపీ సర్కార్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఏపీలో డీఈడీ కాలేజీల గుర్తింపు రద్దుచేస్తూ ఇచ్చిన జీవోను హైకోర్టు కొట్టేసింది. 318 డీఈడీ కాలేజీల గుర్తింపు రద్దుచేస్తూ ఏపీ సర్కార్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. కాలేజీల గుర్తింపు రద్దుపై హైకోర్టును యాజమాన్యాలు ఆశ్రయించారు. అయితే ఏపీ ప్రభుత్వ ఉత్తర్వులను కోర్టు కొట్టివేసింది. ఎన్‌సీటీఈ భవిష్యత్‌లో ఫ్రెష్ నోటిఫికేషన్ జారీ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. దీనిపై కాలేజీల యాజమాన్యాలు సకాలంలో రిప్లై ఇవ్వాలని హైకోర్టు సూచించింది. అలాగే డీఈడీ కాలేజీలన్నీ గుర్తింపు పొందినట్టేనని హైకోర్టు పేర్కొంది

# జి20 సభ్యత్వ దేశాల నేతల శిఖర సమ్మేళనం కోసం ప్రధాన మంత్రి బాలి నిసందర్శించడానికి బయలుదేరే కంటే ముందు గా జారీ

న్యూఢిల్లీ, నవంబర్ 15:ఇండోనేశియా అధ్యక్షత న జరుగనున్న పదిహేడో జి20 సభ్యత్వ దేశాల నేత ల శిఖర సమ్మేళనం లో పాలుపంచుకోవడం కోసం 2022 నవంబర్ 14-16 తేదీల మధ్య కాలం లో ఇండోనేశియా లోని బాలి ని నేను సందర్శించను న్నాను.

బాలి శిఖర సమ్మేళనం జరిగే క్రమం లో, ప్రపంచాని కి ఆందోళన కరం గా మారినటువంటి ప్రపంచ వృద్ధి ని పునరుద్ధరింప చేయడం, ఆహార భద్రత, శక్తి భద్రత, పర్యావరణం, ఆరోగ్యం మరియు డిజిటల్ ట్రాన్స్ ఫర్ మేశన్ ల వంటి కీలక అంశాల పై నేను జి20 సభ్యత్వ దేశాల కు చెందిన ఇతర నేతల తో విస్తృత స్థాయి చర్చల లో పాలుపంచుకొనున్నాను. జి20 శిఖర సమ్మేళనం జరిగే కాలం లో, నేను ఆ సమావేశాల లో పాల్గొనే ఇతర దేశాల నేతల తో భేటీ కావడం తో పాటు గా భారతదేశం యొక్క ద్వైపాక్షిక సంబంధాల లో పురోగతి అంశం పై వారి తో నేను సమీక్ష ను చేపడుతాను. 2022 నవంబర్ 15వ తేదీ న బాలి లో ఏర్పాటయ్యే ఒక స్వాగత కార్యక్రమం లో పాల్గొని భారతీయ సముదాయాన్ని ఉద్దేశించి ప్రసంగించాలని నేను ఆశ పడుతు న్నాను. మన దేశాని కి మరియు మన పౌరుల కు ఒక ముఖ్యమైనటువంటి సందర్భమా అన్నట్లు గా, జి20 అధ్యక్ష బాధ్యతల ను ఇండోనేశియా అధ్యక్షుడు శ్రీ జోకో విడోడో బాలి శిఖర సమ్మేళనం యొక్క ముగింపు కార్యక్రమం లో భారతదేశాని కి అప్పగించనున్నారు. భారతదేశం జి20 అధ్యక్ష బాధ్యతల ను 2022 డిసెంబర్ 1వ తేదీ నాటి నుండి అధికారికం గా స్వీకరించనుంది. వచ్చే సంవత్సరం లో జరుగనున్న మన జి20 శిఖర సమ్మేళనాని కి నేను జి20 సభ్యత్వ దేశాల ను మరియు ఇతర ఆహ్వానితుల ను స్వయం గా ఆహ్వానించను న్నాను కూడా.జి20 శిఖర సమ్మేళనం సందర్భం లో నేను జరపనున్న భేటీల లో భాగం గా, భారతదేశం యొక్క కార్యసాధనల ను మరియు ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్ళ ను సామూహికం గా పరిష్కరించడం కోసం మన అచంచల వచనబద్ధత ను ప్రముఖం గా ప్రకటించనున్నాను. జి20 కి భారతదేశం అధ్యక్షత అనేది "వసుధైవ కుటుంబకమ్" లేదా "ఒక ధరిత్రి-ఒక కుటుంబం-ఒక భవిష్యత్తు" అనే ఇతివృత్తం ఆధారం గా ఉండబోతోంది. ఈ ఇతివృత్తం న్యాయబద్ధమైన వృద్ధి మరియు అందరి కి ఉమ్మడి భవిష్యత్తు అనేటటువంటి సందేశాని కి ప్రతీక గా ఉంటుంది.

# సాయుధ దళాల పోరాట సంసిద్ధతకు విచక్షణాయుతంగా ఆర్థిక వనరుల వినియోగానికి శీఘ్ర పారదర్శక నిర్ణయాలే కీలకం




న్యూఢిల్లీ, నవంబర్ 15:సత్వర, పారదర్శక నిర్ణయాల ద్వారా ఆర్థిక వనరులను విచక్షణతో ఉపయోగించాలని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ డిఫెన్స్ అకౌంట్స్ డిపార్ట్మెంట్ (డి ఎ డి ) ను కోరారు. సాయుధ దళాల పోరాట సంసిద్ధత ను బలోపేతం చేయడానికి ఇది ఎంతో కీలకమని ఆయన అన్నారు.

2022 నవంబర్ 14న న్యూఢిల్లీ లో రెండు రోజుల కంట్రోలర్స్ కాన్ఫరెన్స్ ఆఫ్ డీఏడీని ప్రారంభించిన రక్షణ మంత్రి, విచక్షణతో కేటాయించిన ఆర్థిక నిధులను సమర్థ వినియోగం ద్వారా దేశ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషిస్తున్న రక్షణ ఆర్థిక వ్యవస్థ కాపలాదరులుగా ఆ శాఖ అధికారులను అభివర్ణించారు.

డి.ఎ.డి. రక్షణ మంత్రిత్వ శాఖకు కేటాయించిన బడ్జెట్ ను నిర్వహిస్తుంది, ఇది సిబ్బంది వేతనం , భత్యాలు, పెన్షనర్లకు చెల్లింపులు, వివిధ రక్షణ ఉత్పత్తుల సేకరణ కోసం ఆర్థిక సలహా కేసుల ప్రాసెసింగ్ , అంతర్గత ఆడిట్ ఫంక్షన్ తో సహా ఇతర సహాయక కార్యకలాపాలతోపాటుగా మొదటి, తృతీయపక్ష క్లెయింల ప్రాసెసింగ్ లను డి ఎ డి నిర్వహిస్తుంది. కేంద్ర బడ్జెట్ 2022-23లో పింఛన్ల కోసం రూ.1.19 లక్షల కోట్లతో సహా మొత్తం రూ.5.25 లక్షల కోట్ల బడ్జెట్ ను కేటాయించారు.

కాన్ఫరెన్స్ ఎజెండా అంశాలలో- పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్ మెంట్: ఫేస్ లెస్ లావాదేవీల వ్యవస్థ దిశగా; ఐఎఫ్ఎ సిస్టమ్: సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకోవడానికి సహాయం; ఎఫిషియెన్సీ అండ్ పెర్ఫార్మెన్స్ ఆడిట్: కాంప్లయన్స్ నుంచి అస్యూరెన్స్ ఫ్రేమ్ వర్క్ వరకు; సర్వీస్ డెలివరీని మెరుగుపరచడం; డి.ఎ.డి అభివృద్ధి చేసిన మానవ వనరుల నిర్వహణ ప్రధాన ఐటి వ్యవస్థలలో సవాళ్లు- మొదలైనవి ఉన్నాయి.

సైనికులు, పెన్షనర్లు, థర్డ్ పార్టీలు మొదలైన లబ్దిదారులకు సకాలంలో చెల్లింపులు జరగడంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాజ్ నాథ్ సింగ్ ఈ సందర్భంగా సూచించారు. 'పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్ మెంట్: టువర్డ్స్ ఎ సిస్టమ్ ఆఫ్ ఫేస్ లెస్ ట్రాన్సాక్షన్స్' అనే అంశంపై జరిగే ఈ సదస్సు రక్షణ ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకతకు మార్గం సుగమం చేయగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.పనితీరులో పారదర్శకతను తీసుకురావడం, మానవ వనరుల యాజమాన్యాన్ని బలోపేతం చేయడం."ఐఎఫ్ఎ వ్యవస్థ సమర్థత: సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకోవడానికి ఒక సహాయం" అనే అంశంపై సెషన్ లో ఆర్థిక అధికార శక్తుల తాజా ప్రతినిధి బృందంతో ఆర్థిక సలహాదారులను పరిచయం చేస్తారు.

ఆర్థిక అధికారాల అప్పగింత ,నిర్ణయాలు తీసుకోవడానికి సంబంధించిన సమస్యలను సలహాదా రులు అర్థం చేసుకోవడానికి ఈ సమావేశం సహాయపడుతుందని రక్షణ మంత్రి చెప్పారు.సకాలంలో ఆర్థిక సలహా ఇవ్వడానికి క్లయింట్ అవసరాలపై సున్నితమైన అవగాహన తో పాటు డొమైన్ నైపుణ్యం అవసరం అని ఆయన నొక్కి చెప్పారు. కంట్రోలర్లు సహకార ధోరణి తో పనిచేయాలని, ఇరుపక్షాల ప్రయోజనార్థం పనిచేయా లని ఆయన కోరారు.డివేడి తన ఐటి సామర్థ్యాలు, ఆర్థిక విజ్ఞానాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని,అంతర్గత విజిలెన్స్ యంత్రాంగాన్ని బలోపేతం చేయాలని, తన విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి శ్రామిక శక్తి నైపుణ్యాలను పెంపొందించాలని శ్రీ రాజ్ నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. 'ఏ అధికారి పని తీరులోనైనా సందేహం ఉంటే వెంటనే సమీక్షించాలి. ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి. ఫిర్యాదులు పెండింగ్ లో ఉంటే, వారి వారపు లేదా నెలవారీ ఆడిట్ కోసం ఏర్పాట్లు చేయాలి, చర్యలు తీసుకోవాలి" అని ఆయన అన్నారు.

డిఏడి 275 సంవత్సరాలను పురస్కరించుకుని ఒక స్టాంపును, ప్రత్యేక కవర్ ను ఈసందర్భంగా రక్షణశ్రీ మంత్రి విడుదల చేశారు.ప్రారంభ సెషన్ లో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ విఆర్ చౌదరి, చీఫ్ ఆఫ్ ది నేవల్ స్టాఫ్ అడ్మిరల్ ఆర్ హరి కుమార్, డిఫెన్స్ సెక్రటరీ శ్రీ గిరిధర్ అరమానే, డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ సెక్రటరీ శ్రీ విజయ్ కుమార్ సింగ్, ఫైనాన్షియల్ అడ్వైజర్ (డిఫెన్స్ సర్వీసెస్) శ్రీమతి రసికా చౌబే , చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ శ్రీమతి మంజు కుమార్ పాల్గొన్నారు.ప్రతి రెండు మూడు సంవత్సరాలకు ఒకసారి నియతానుసారంగా జరిగే ఈసమావేశం వివిధ సమస్యలను సమీక్షించడానికి, చర్చించడానికి, సుస్థిర పరిష్కారాలను సాధించడానికి డి వి డి, ఎమ్ ఒ డి వో లకు ఒక వేదిక ను అందిస్తుంది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 100కు పైగా ప్రిన్సిపల్ కంట్రోలర్స్ ఆఫ్ డిఫెన్స్ అకౌంట్స్ (పీసీడీఏలు)/ కంట్రోలర్స్ ఆఫ్ డిఫెన్స్ అకౌంట్స్ (సీడీఏ)/ ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ అడ్వైజర్స్ (ఐఎఫ్ఏలు) పాల్గొంటున్నారు.

# పోషణ లోపం నివారణపై అవగాహనా సదస్సు.




మహబూబాబాద్, నవంబర్ 15:(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో చిన్నారులతో పాటు 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోషణ లోపం నివారణపై మండల స్థాయి అవగాహనా సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ఎంపీపీ ఈదురు రాజేశ్వరి , జెడ్పిటిసి శ్రీరామ్ జ్యోతిర్మయి పాల్గొని అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల లో నడుస్తున్న అంగన్వాడీ సెంటర్లో ఉన్న పిల్లలకు పోషణ లోపం వలన నాణ్యమైన పోష్టికాహారం అందించాలని వారు కోరారు. ఈ లోపాలు లేకుండా ఉండే పిల్లలు శారీరకంగా దృఢంగా ఎదుగుదలకు దోహదపడుతూ, మంచి విద్యను అభ్యసించడానికి పిల్లలు శ్రద్ధ వహిస్తారని తెలిపారు. తర్వాత ఏర్పాటు చేసిన స్టాళ్లను మండల స్పెషల్ ఆఫీసర్తో కలిసి పరిశీలించారు.పోషకాకరణ లోపంపై అప్రమత్తం కావడానికి స్థానిక వైద్యాధికారుల సూచన నిమిత్తం తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అందుకు గ్రామస్థాయిలో ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు కూడా చిన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సాధించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎండి ఖుర్షీద్, తొర్రూర్ సిడిపిఓ హైమావతి, మరిపెడ సిడిపిఓ శిరీష, అసిస్టెంట్ సిడిపిఓ ఇందిరమ్మ, సూపెర్వైజర్లు కవిత, గౌస్య,స్థానిక ఉపసర్పంచ్ శ్రీరాం రాము, సర్పంచ్లు, అంగన్వాడి టీచర్లు,పంచాయతీ కార్యదర్శిలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే అత్యధికంగా 8.82 శాతం ద్రవ్యోల్బణం తెలంగాణ ప్రజలు



హైదరాబాద్ నవంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );;దేశాన్ని ఇప్పుడు ద్రవ్యోల్బణం ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ద్రవ్యోల్బణం పెరిగి ధరాఘాతంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ ద్రవ్యోల్బణం గణాంకాల ప్రకారం.. ఢిల్లీలో నివసించే ప్రజలు అక్టోబర్లో దేశంలోనే అత్యల్పంగా 2.99 శాతం ద్రవ్యోల్బణం ఎదుర్కొంటున్నారు. ఇక దేశంలోనే తెలంగాణ ప్రజలు అత్యధికంగా 8.82 శాతం ద్రవ్యోల్బణంతో నష్టపోయారు.అధిక ద్రవ్యోల్బణం ఆర్డర్లో ఆంధ్రప్రదేశ్ 7.93 శాతంతో రెండవ స్థానంలో ఉండగా.. ద్రవ్యోల్బణం రేటు 7.79 శాతంతో హర్యానా మూడవ స్థానంలో ఉంది. హిమాచల్ ప్రదేశ్ ప్రజలు గత నెలలో దేశంలో రెండవ అత్యల్ప ద్రవ్యోల్బణం రేటును 4.42 శాతంతో ఈ ధరల నుంచి ఊరట పొందారు. పంజాబ్ 4.52 శాతంతో తర్వాతి స్థానంలో ఉంది.కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. రిటైల్ ద్రవ్యోల్బణం వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ద్రవ్యోల్బణం సెప్టెంబర్ 2022లో 7.41 శాతం నుంచి 2022 అక్టోబర్లో 6.77 శాతానికి తగ్గింది. ద్రవ్యోల్బణ సంఖ్యలపై నిపుణులు స్పందిస్తున్నారు. రిటైల్ ద్రవ్యోల్బణం 3 నెలల కనిష్ట స్థాయి 6.8 శాతానికి తగ్గింది. మోడరేషన్ ప్రాథమికంగా బలమైన బేస్ కారణంగా ఉంది. ఆహారం ధరలు భారీగా పెరిగాయి. 6.2 శాతం వద్ద ఎటువంటి మార్పు లేకుండా ఉందని ఇది నిరంతర డిమాండ్-ఆధారిత ఒత్తిళ్లను ప్రతిబింబిస్తుందని తెలిపింది. బేస్ ఎఫెక్ట్తో ద్రవ్యోల్బణం సంఖ్యలు క్రమంగా తగ్గుతాయని నిపుణులు అంటున్నారు. ప్రపంచ ద్రవ్యోల్బణంతో ధరల సడలింపు దేశీయ డబ్ల్యూపీఐ ద్రవ్యోల్బణం కూడా సీపీఐ ద్రవ్యోల్బణంలో నియంత్రణకు మద్దతుగా నిలుస్తోంది. వ్యాపారులకు ప్రయోజనాలను పూర్తిగా అందించడం లేదు.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తన రాబోయే డిసెంబర్ పాలసీ మీట్లో తక్కువ ద్రవ్యోల్బణంతో ఉండవచ్చు. 35-బీపీఎస్ రేటు పెంపునకు దారితీయవచ్చు. ఏది ఏమైనప్పటికీ ఆహార ద్రవ్యోల్బణంలో అస్థిరత ప్రభావం.. దిగుమతి చేసుకున్న ద్రవ్యోల్బణంపై మారకపు రేటు ప్రభావాన్ని నిశితంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.ఆహార ద్రవ్యోల్బణం నుంచి పైకి వచ్చే ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని.. మేము 2023 ఆర్థిక సంవత్సరం కోసం మా ద్రవ్యోల్బణ అంచనాను 6.8 శాతానికి (గతంలో 6.5 శాతం) సవరించాం. మూడో త్రైమాసికంలో ద్రవ్యోల్బణం సగటు 6.6 శాతం నాల్గవ త్రైమాసికంలో 6.2 శాతంగా ఉంటుందని ఆర్థిక వేత్తలు భావిస్తున్నారు.. ఈ ఆర్థిక సంవత్సరంలో సీపీఐ ద్రవ్యోల్బణం ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 6 శాతం దిగువకు పడిపోవచ్చు అని చెబుతున్నారు.

# స్వదేశానికి తిరిగి వచ్చిన సర్పంచికి ఘనంగా స్వాగతం పలికిన నాయకులు.

## ..స్వాగతం పలికిన పెద్దవంగర మండలం హ్యూమన్ రైట్స్ చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి.

మహబూబాబాద్, నవంబర్ 15:(నేటినిజం ప్రతినిధి): పెద్ద వంగర మండలములోని వద్దే కొత్తపల్లి గ్రామానికి చెందిన స్థానిక సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు ,అమెరికా పర్యటనకు వెళ్లీ స్వగ్రామం వద్దెకొత్తపల్లికి తిరిగి వచ్చిన సందర్భంగా నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు దంపతులకు ఘన స్వాగతం పలికిన పెద్దవంగర మండలం హ్యూమన్ రైట్స్ చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి, వార్డు సభ్యులు చిలుసాని మల్లేష్, ముఖ్య నాయకులు ఎర్రగొర్ల రమేష్ పాకానిల్ తంగళ్ళపల్లి కిరణ్ చారి, వెల్మ బీరన్న, బారాజు రాజు, ఉమ్మనబోయిన సంపత్, బొల్లు యాకన్న, గ్రామ మహిళా సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బీజేపీరాష్ట్ర అధ్యక్షులుగా ఈటల రాజేందర్ ?

## ఢిల్లీకి ఈటల రాజేందర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి డీకే అరుణ లకు పిలుపు

హైదరాబాద్ నవంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తెలంగాణలో అధికారమే లక్ష్యంగా బీజేపీ అధిష్ఠానం అడుగులు వేస్తోంది. ఈ మేరకు అందివచ్చే ఏ అవకాశాన్ని వదులుకోవడం లేదు. అలాగే మైనస్ లను కూడా కరెక్ట్ చేసుకోవడానికి సిద్ధమైంది. తెలంగాణలో బీజేపీకి దశ దిశ ఇవ్వడానికి రెడీ అయ్యింది. ఈ మేరకు బీజేపీకి ఒకప్పుడు బలంగా మారి.. ఇప్పుడు బలహీనతగా మారిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ను సాగనంపేందుకు రెడీ అయ్యిందా? అంటే ఔననే సమాధానం వస్తోంది. మునుగోడు ఉప ఎన్నికల్లో బండి సంజయ్ వ్యవహరించిన తీరు.. ప్రచార లోపాలు.. నిర్వహణ సరిగ్గా లేకనే ఓడారని.. అందుకే అతడిని పక్కనపెట్టేందుకు రెడీ అయ్యారని సమాచారం.ఇక బండి సంజయ్ ఉంటే వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గెలవడం కష్టమని.. ప్రత్యర్థులకు బండి సంజయ్ చర్యలే వరంగా మారి బీజేపీ పరువు తీస్తున్నాయని బీజేపీ అధిష్ఠానం గ్రహించింది.అప్పట్లో అమిత్ షా చెప్పులు మోయడం నుంచి.. ఇటీవల యాదాద్రిలో తడిబట్టలతో కేసీఆర్ కు సవాల్ చేయడం వరకూ అన్నీ కూడా బీజేపీకి మైనస్ అయినట్టు అధిష్ఠానం గుర్తించింది. ప్రచార లోపాలు.. బండి సంజయ్ తీరు వల్ల బీజేపీకి ఓటు బ్యాంకు కార్యకర్తలునేతలు దూరం అవుతున్నట్టు అంతర్గత సర్వేలు.. నేతల నుంచి ఫిర్యాదులు అందాయి.అందుకే సడెన్ గా బీజేపీ అధిష్ఠానం తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిని మార్చడానికి రెడీ అయ్యిందని.. బీజేపీ కొత్త ప్రెసిడెంట్ రేసులో ప్రధానంగా ఈటల రాజేందర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి డీకే అరుణలను ఢిల్లీకి పిలిపించినట్టు తెలిసింది. ఈ మేరకు బీజేపీ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. బండి సంజయ్ పనికిరాడు అని డిసైడ్ అయ్యాకే వారిని పిలిపించినట్టు ప్రచారం సాగుతోంది.ఇప్పటివరకూ కూడా బండి సంజయ్ అంటే ప్రజలకు తెలియదని సర్వే రిపోర్టుల్లో తేలిందట.. బీజేపీ నేతలు సర్వేలపైనే ఆధారపడుతారు. బూత్ స్థాయి లోని వారిని ఆరాతీశారు. బూత్ స్థాయిలో బండి సంజయ్ పేరు తెలియదు అని క్యాడర్ చెప్పారంట.సో పేరున్న నేత కావాలని.. రాష్ట్ర నాయకత్వాన్ని సరిగ్గా నడిపించే నేతకే పగ్గాలు ఇవ్వాలని డిసైడ్ అయిన అధిష్టానం ఈ మేరకు ఈటల అరుణ కోమటిరెడ్డిని ఢిల్లీ పిలిపించినట్టు సమాచారం. వీరి ముగ్గురిలో ఒకరు తెలంగాణ కొత్త బీజేపీ చీఫ్ ఖాయమని ఢిల్లీలో జోరుగా ప్రచారం సాగుతోంది.

# బీజేపీ ఏపీ అధ్యక్షుడి మార్పు తప్పదా?

అమరావతి నవంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ 0;బీజేపీ ఏపీ అధ్యక్షుడిగా ఉన్న సోము వీర్రాజు మార్పు తప్పదా అంటే ఒక వర్గం మీడియా అవుననే గత కొద్ది రోజులుగా ప్రచారం చేస్తోంది. ఒక వర్గం మీడియానే కాకుండా ఏపీ బీజేపీలోని కొంతమంది నేతలు సైతం ఇదే లీకులు ఇస్తున్నారని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా సోము వీర్రాజు కొనసాగడం కష్టమేనని గాసిప్స్ వినిపిస్తున్నాయి.వాస్తవానికి 2024 ఎన్నికల వరకు సోము వీర్రాజే ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా కొనసాగుతారని వార్తలు వచ్చాయి. అందులోనూ సోము వీర్రాజు కాపు సామాజికవర్గానికి చెందిన వ్యక్తి. ప్రస్తుతం జనసేన పార్టీతో బీజేపీ పొత్తులో ఉంది. జనసేనాని పవన్ కల్యాణ్ సైతం కాపు సామాజికవర్గానికి చెందిన వ్యక్తి కావడంతో జనసేన?బీజేపీ కూటమి విజయపథంలో పయనిస్తుందని బీజేపీ అధిష్ఠానం తలచింది.అయితే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్తో సంబంధాలను పునరుద్ధరించడానికి సోము వీర్రాజు ఎటువంటి ప్రయత్నాలు చేయకపోవడంపై ప్రధాని నరేంద్ర మోడీ అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది. సోము వీర్రాజు వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని బీజేపీలోనే ఒక వర్గం ఆరోపిస్తోందని వినికిడి. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రిని విశాఖ ఎయిర్పోర్టులో రిసీవ్ చేసుకోవడానికి వచ్చినప్పుడు వీర్రాజును మోదీ గుర్తించలేదని తనను తాను పరిచయం చేసుకోవాలని కోరినట్లు కొన్ని పత్రికలు కథనాలు ప్రసారం చేశాయి. ఈ వార్తలు ఎంతవరకు సరైనవో ఎవరికీ తెలియదు. కానీ వీర్రాజు సన్నిహిత వర్గాల ప్రకారం.. బిజెపి కోర్ కమిటీలోని కొంతమంది నాయకులు బిజెపి జాతీయ నాయకత్వం ముందు ఆయనను చెడుగా చూపించడానికి ఈ పుకార్లను వ్యాప్తి చేస్తున్నారని అంటున్నారు. తద్వారా సోము వీర్రాజును కీలకమైన ఎన్నికల ముందు ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించాలని కుట్ర పన్నారని చెబుతున్నారు.వీర్రాజును పదవి నుంచి తప్పించేందుకు కుట్ర జరుగుతోందని అందుకే ప్రధాని విశాఖపట్నం వచ్చినప్పుడు రాష్ట్ర బీజేపీ చీఫ్ అయిన సోము వీర్రాజుకి ఎలాంటి క్రెడిట్ దక్కకుండా చేశారని సోము సన్నిహితులు మండిపడుతున్నారట. ప్రధాని మోడీ పర్యటన మొత్తాన్ని హైజాక్ చేసేందుకు బీజేపీలోని కొంతమంది నేతలు ప్రయత్నించారని ఆరోపిస్తున్నారు.అయితే బీజేపీ కోర్ కమిటీ నాయకులతో సమావేశం సందర్భంగా ప్రధాని.. సోము వీర్రాజుపై అసంతృప్తి వ్యక్తం చేసినట్టు వార్తలు వచ్చాయి. ముఖ్యంగా రాష్ట్ర బీజేపీ నేతల అలసత్వంపై మోడీ కాస్త గట్టిగానే తలంటినట్టు ప్రచారం జరిగింది.దీంతో ఏపీ బీజేపీ నాయకత్వాన్ని సవరించాలని పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డాకు మోదీ స్పష్టమైన సందేశం పంపారని అంటున్నారు. ఇది నిజమే అయితే సోము వీర్రాజు స్థానంలో రాష్ట్ర బీజేపీ చీఫ్గా ఎవరు నియమిస్తారో చూడాలి.




# క్రిమినల్ కేసుల్లో నిందితులుగా ఉన్న ప్రజాప్రతినిదులపై సుప్రీంకోర్టుకు కీలక నివేదిక

న్యూ డిల్లీ నవంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );వివిధ క్రిమినల్ కేసుల్లో నిందితులుగా ఉన్న ఎంపీలు ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులకు సంబంధించి సుప్రీంకోర్టుకు కీలక నివేదిక అందింది.ఎంపీలు ఎమ్మెల్యేల వంటి ప్రజాప్రతినిధులపై దాఖలైన పలు క్రిమినల్ కేసులు ఐదేళ్లకు మించి పెండింగ్లో ఉన్నాయని సుప్రీంకోర్టుకు అమికస్ క్యూరీ సీనియర్ న్యాయవాది విజయ్ హన్సారియా తాజాగా నివేదించడం సంచలనం సృష్టిస్తోంది.ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసులకు సంబంధించి ఐదేళ్లకు పైగా కేసులు పెండింగ్లో ఉన్నాయి కాబట్టి కింది కోర్టుల్లో తొలుత వాటిని విచారించాలని హన్సారియా సిఫార్సు చేశారు. ప్రజాప్రతినిధులపై కేసులను విచారించాకే కింద కోర్టులు ఇతర కేసులను తీసుకొనేలా ఉత్తర్వులు జారీ చేయాలని సిఫార్సు చేశారు.ముందుగా సిట్టింగ్ ప్రజాప్రతినిధులకు సంబంధించిన కేసుల విచారణను చేపట్టాలని హన్సారియా సుప్రీంకోర్టును కోరారు. ప్రజాప్రతినిధులపై కేసులను త్వరగా విచారించాలని కోరుతూ బీజేపీ నేత న్యాయవాది అశ్వినీకుమార్ ఉపాధ్యాయ సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసుల విచారణలో భాగంగా సుప్రీంకోర్టు విజయ్ హన్సారియాను అమికస్ క్యూరీగా నియమించింది. దీంతో ఆయన తాజాగా న్యాయస్థానానికి కీలక సిఫార్సులతో 40 పేజీల నివేదికను సమర్పించారు. సీబీఐ ఈడీ కేసుల విచారణ ఎంతవరకు వచ్చిందో తెలుసుకోవడానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి లేదా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఒక కమిటీ ఏర్పాటుచేయాలని తన నివేదికలో సిఫార్సు చేశారు.ఇప్పటివరకు ప్రజాప్రతినిధులపై కేసుల వివరాలను తెలంగాణతోపాటు 9 హైకోర్టులు పంపలేదని ఆయన తెలిపారు. 16 హైకోర్టులు మాత్రమే వాటిని అందజేశాయని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్లో విజయవాడలోని స్పెషల్ కోర్టులో ప్రజాప్రతినిధులకు వ్యతిరేకంగా 92 కేసులు ఉన్నాయని తెలిపింది. అందులో 50 కేసులు 5 ఏళ్లకు పైబడినవేనని నివేదికలో తెలపడం గమనార్హం.మొత్తం మీద ఎంపీలు/ఎమ్మెల్యేలపై 121 సీబీఐ కేసులు ఉన్నాయని విజయ్ హన్సారియా తన నివేదికలో వెల్లడించారు. వాటిలో 51 మంది ఎమ్మెల్యేలు 112 మంది ఎంపీలు నిందితులుగా ఉన్నారని పేర్కొన్నారు. వీటిలో 58 కేసుల్లో జీవితఖైదు పడటానికి వీలుందన్నారు. 45 కేసుల్లో ఇంకా అభియోగాలే నమోదు చేయలేదని వెల్లడించారు.

ఎంపీలకు వ్యతిరేకంగా 51 ఈడీ కేసులు ఎమ్మెల్యేలు/ఎమ్మెల్సీలపై 71 మనీలాండరింగ్ కేసులు పెండింగ్లో ఉన్నట్లు హన్సారియా సుప్రీంకోర్టుకు సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు.

**సుప్రీంకోర్టుకు విజయ్ హన్సారియా చేసిన సిఫార్సులు:**

ఎంపీలు ఎమ్మెల్యేలపై ఉన్న కేసులను విచారిస్తున్న కోర్టులు ముందుగా వాటిపైనే విచారణ చేయాలి. అవి పూర్తయ్యాకే వేరే కేసుల జోలికి వెళ్లాలి. సీఆర్పీసీ సెక్షన్-309 ప్రకారం రోజువారీగా ఈ కేసుల ట్రయల్ చేపట్టాలి. ఇందుకు సంబంధించిన పని విభజనను సంబంధిత హైకోర్టు లేదా ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జీలు 2 వారాల్లో పూర్తిచేయాలి.- అసాధారణ అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఎప్పుడూ కేసుల విచారణను వాయిదా వేయకూడదు. నిందితులు వాయిదా కోరినా అందుకు కారణాలను రికార్డు చేసుకోవాలి.- కేసుల విచారణ వాయిదాలు పడకుండా ప్రాసిక్యూషన్ డిఫెన్స్ న్యాయవాదులు సహకారం అందించాలి.- కేసుల విచారణ కోసం సంబంధిత జిల్లా సెషన్స్ జడ్జితో సంప్రదించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ప్రత్యేక కోర్టులో కనీసం ఇద్దరు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించాలి. రాజకీయ ఒత్తిళ్లతో విచారణ వేగంగా జరగడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ సహకరించకపోతే.. దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని కోర్టు నేరుగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఉత్తర్వులు జారీ చేయాలి.- ఒకవేళ నిందితులే విచారణలో జాప్యానికి కారణమైతే వారి బెయిలు రద్దు చేయాలి.- మరణశిక్ష లేదా ఏడేళ్లు అంతకుమించి జైలుశిక్ష పడటానికి వీలున్న కేసులను ముందుగా విచారించాలి.- ప్రస్తుతం పదవుల్లో ఉన్న ప్రజాప్రతినిధులకు సంబంధించిన కేసుల విచారణకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలి.

- కోర్టులు ఆదేశించిన రోజు నిందితులను హాజరుపరిచే బాధ్యతను సంబంధిత పోలీసుస్టేషన్ అధికారికి ఇవ్వాలి. నిందితులను తీసుకురాకపోతే కోర్టులు నాన్బెయిలబుల్ వారెంట్లు జారీ చేయాలి. నిందితులు సాక్షులను కోర్టు ముందు హాజరుపరచడంలో విఫలమైతే కోర్టులు నివేదిక కోరాలి.- వేగవంతంగా కేసులను పరిష్కరించేందుకు సాక్షుల విచారణ నిందితుల హాజరుకు సాధ్యమైనంత వరకు కోర్టులు వీడియో ఐసౌకర్యాన్ని ఉపయోగించుకోవాలి.- ఇవే సిఫార్సులను ఈడీ సీబీఐ ఎన్ఐఏ కేసులకూ అమలు చేయాలి. ఎవరైనా వాటిని ఉల్లంఘిస్తే కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టాలి.- పెండింగ్లో ఉన్న ఈడీ సీబీఐ కేసుల పర్యవేక్షణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి లేదంటే హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో పర్యవేక్షణ కమిటీ ఉండాలి.

# నగరాల రుణ పరపతి యోగ్యతపై 5రోజుల వర్క్షాప్ను సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆర్థిక వ్యవహారాల విభాగం, కేంద్ర గృహ నిర్మాణం పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ , ప్రపంచ బ్యాంక్ గ్రూప్

న్యూఢిల్లీ, నవంబర్ 15:నగరాల రుణ పరపతి యోగ్యతపై 5రోజుల వర్క్షాప్ను ఆర్థిక వ్యవహారాల విభాగం, కేంద్ర గృహ నిర్మాణం పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ , ప్రపంచ బ్యాంక్ గ్రూప్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. భవిష్యత్ నగరాలకు ఆర్థిక సహాయం చేయడానికి వీలు కల్పించే పర్యావరణ వ్యవస్థ రూపొందించాలన్న ఉద్దేశ్యంతో "సిటీస్ క్రెడిట్ వర్తినెస్ అకాడమీ" పేరుతో 5-రోజుల వర్క్షాప్ ఏర్పాటయింది. ఈరోజు ప్రారంభమైన వర్క్షాప్ 2022 నవంబర్ 18 వరకు జరుగుతుంది.

వర్క్షాప్ను ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆర్థిక వ్యవహారాల విభాగం కార్యదర్శి శ్రీ అజయ్ సేథ్ ప్రారంభించారు.కేంద్ర గృహ నిర్మాణం పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ మనోజ్ జోషి, ప్రపంచ బ్యాంకు భారతదేశ కంట్రీ డైరెక్టర్, పట్టణ మౌలిక సదుపాయాల విభాగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు మున్సిపల్ కార్పొరేషన్లకు చెందిన 150 మంది సీనియర్ అధికారులు.వర్క్షాప్ లో పాల్గొంటున్నారు.[న్ఫ్రాస్ట్రక్చర్ పాలసీ అండ్ ప్లానింగ్ సంయుక్త కార్యదర్శి శ్రీ పీయూష్ కుమార్ వర్క్షాప్ లక్ష్యాలను వివరించి స్వాగత ఉపన్యాసం ఇచ్చారు.

ఇంధనం, నైపుణ్యం మరియు పట్టణీకరణ అనే మూడు అంశాల ప్రాతిపదికన దేశంలో పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయింపు జరుగుతుందని శ్రీ అజయ్ సేథ్ తెలిపారు. నిధులను అత్యంత సమర్థవంతంగా వినియోగించుకోవడం కోసం రేట్పేయర్-పన్ను చెల్లింపుదారుల నమూనాల మిశ్రమం ద్వారా ప్రాజెక్టులకు నిధులు సమకూర్చాలని శ్రీ సేథ్ సూచించారు. . మున్సిపల్ ఆర్థిక అంశాలకు సంబంధించి ఎదురవుతున్న సమస్యలను జనవరి 2023 లో నిర్వహించ తలపెట్టిన ముఖ్య కార్యదర్శుల సదస్సు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ సెక్రటేరియట్ నిర్వహించనున్న జాతీయ స్థాయి వర్క్షాప్ లలో రాష్ట్రాలు, మునిసిపల్ కార్పొరేషన్లు చర్చించి పరిష్కార మార్గాల రూపకల్పనకు తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. సామర్థ్యం, మున్సిపల్ నిధుల సమీకరణ, పట్టణ ప్రణాళిక అంశాలు పట్టణ స్థానిక సంస్థల సమర్థవంతమైన పనితీరును నిర్దేశిస్తాయని శ్రీ మనోజ్ జోషి వివరించారు. పట్టణ స్థానిక సంస్థలు తమ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడానికి సాంకేతిక సామర్థ్య సంబంధిత అంశాలపై దృష్టి సారించాలని అన్నారు.

'రేపటి ఆర్థిక నగరాలు' అనే అంశంపై ఆర్థిక, ఖర్చుల విభాగం కార్యదర్శి డాక్టర్ టివి సోమనాథన్ ప్రత్యేక ప్రసంగం ఇచ్చారు. సొంత ఆదాయం, రుణాల ద్వారా పొందే నిధుల ఆధారంగా పట్టణ ఆర్థిక రంగం పనిచేస్తుందని డాక్టర్ సోమనాథన్ వివరించారు. బాండ్ల మార్కెట్ నుంచి అదనంగా నిధులు సమీకరించడానికి స్థానిక సంస్థలు తమ సొంత ఆదాయ వనరులను ఎక్కువ చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు.

నాలుగు ప్రధాన అంశాలపై మొదటి రోజు వర్క్షాప్ లో నిపుణులు చర్చించారు. టసెషన్ను 'విజన్ ఆఫ్ సస్టైనబుల్ అండ్ రెసిలెంట్ సిటీస్ ఆఫ్ ది ఫ్యూచర్' అనే అంశంపై జరిగిన చర్చకు శ్రీ ఓపీ అగర్వాల్ సంధానకర్తగా వ్యవహరించారు. 'కనెక్టింగ్ మునిసిపాలిటీస్ విత్ క్యాపిటల్' అనే అంశంపై నేషనల్ ఇన్వెస్ట్మెంట్ ,ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఔఐఎఈ)కి చెందిన శ్రీ ప్రసాద్ గద్కరీ నేతృత్వంలో సదస్సు జరిగింది. మోడరేట్ చేశారు. మార్కెట్లు'. 'మునిసిపల్ ఫైనాన్సింగ్ మరియు అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్' అంశంపై జరిగిన చర్చకు బ్యాంక్ నిపుణుడు మిస్టర్ రోలాండ్ వైట్ 'మునిసిపల్ ఫైనాన్సింగ్లో పీపీపీ ల పాత్ర'పై జరిగిన చర్చకు ఐ ఎఫ్ సి నగరాల నిపుణులు శ్రీ నీరజ్ గుప్తా నేతృత్వం వహించారు.

వర్క్షాప్లో మిగిలిన నాలుగు రోజులలో విధానాలు, నియంత్రణ, పెట్టుబడుల మార్కెట్, మునిసిపల్ నిధుల యాజమాన్యం,మునిసిపల్ పెట్టుబడుల ప్రణాళిక, రుణ పరపతి మెరుగుదల కోసం కార్యాచరణ ప్రణాళిక, మున్సిపాలిటీల కార్యాచరణ ప్రణాళిక లాంటి అంశాలపై చర్చలు జరుగుతాయి. ప్రముఖ అంతర్జాతీయ మరియు స్థానిక నిపుణులు వివిధ అంశాలపై ప్రసంగిస్తారు.

దేశంలోపల మరియు ఇతర ప్రాంతాల్లో విజయవంతమైన ప్రణాళికలు, విధానాలను వర్క్షాప్ లో చర్చించడం జరుగుతుంది వడోదర మునిసిపల్ కార్పొరేషన్ బాండ్ జారీ, అమెరికా లోని ఒరెగాన్ అమలు జరిగిన భౌగోళిక నగర ప్రణాళిక, దక్షిణాఫ్రికా మరియు టర్కీ దేశాల మూలధన మార్కెట్ జోక్యం లాంటి అంశాలు చర్చకు రానున్నాయి.

ఈ 5 రోజుల వర్క్షాప్లో మునిసిపల్ కమిషనర్లతో పాటు దేశంలోని అనేక పట్టణ స్థానిక సంస్థల నిపుణులు పాల్గొంటున్నారు.

# 41వ భారత అంతర్జాతీయ వాణిజ్య సదస్సులో ఆరోగ్య పెవిలియన్ ప్రారంభించిన నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వి.కె.పా



న్యూఢిల్లీ, నవంబర్ 15:ఇవాళ, దిల్లీలో జరిగిన 41వ భారత అంతర్జాతీయ వాణిజ్య సదస్సులో (ఐఐటీఎఫ్) ఆరోగ్య పెవిలియన్ను నీతి ఆయోగ్ ఆయోగ్ సభ్యుడు (ఆరోగ్యం) డాక్టర్ వి.కె.పాల్ ప్రారంభించారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఎస్.గోపాలకృష్ణన్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏటా ఈ పెవిలియన్ ఏర్పాటు చేస్తుంది. ఈ సంవత్సరం పెవిలియన్ అంశం "భారతదేశంలో స్వస్థత, భారతదేశం ద్వారా స్వస్థత".

ఆరోగ్యం పట్ల అందరూ తగిన శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా డాక్టర్ పాల్ సూచించారు. పెవిలియన్లో ఏర్పాటు చేసిన స్టాల్స్ను మెచ్చుకున్నారు. నిర్ధరణ అయ్యే వరకు తెలీని అమినియా, చక్కెర వ్యాధి వంటి వాటి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని ప్రధానంగా ప్రస్తావించారు.

ఆరోగ్య అవగాహన సందేశాన్ని ప్రతి ఒక్కరూ యుద్ధ ప్రాతిపదికన స్వీకరించాలని, వివిధ మాధ్యమాల ద్వారా సమాచార వ్యాప్తి కార్యకలాపాలను గరిష్ట స్థాయికి విస్తరించాలని సంబంధిత వర్గాలను డాక్టర్ పాల్ కోరారు.మెరుగైన ఆరోగ్యం కోసం ప్రజా ఉద్యమం ప్రారంభించేందుకు ఆరోగ్య పెవిలియన్ను ఒక వేదికగా ఉపయోగించుకోవాలని చెప్పారు.

ఆరోగ్య రంగంలో తీసుకొస్తున్న కీలక సంస్కరణలు, చేపడుతున్న కార్యక్రమాల పట్ల శ్రీ గోపాలకృష్ణన్ ఆశాభావం వ్యక్తం చేశారు. డిజిటల్ హెల్త్ కార్యక్రమం గురించి మాట్లాడిన శ్రీ గోపాలకృష్ణన్, దాని సార్వత్రిక ప్రభావం, వర్తింపు గురించి నొక్కి వక్కాణించారు. ప్రజల్లో అవగాహన పెంచితే అనేక ఆరోగ్య సమస్యలను పరిష్కరించవచ్చని అన్నారు.కేంద్ర ఆరోగ్య శాఖ ఇటీవల ప్రారంభించిన పీఎం టీబీ-ముక్త్ భారత్ అభియాన్, జాతీయ సార్వత్రిక రోగ నిరోధకత కార్యక్రమం, ఎఫ్ఎస్ఎఐ, నాకో, ఏబీ పీఎంజేవై, ఎన్వీబీడీసీపీ, ఎన్హెచ్ఏ సహా వివిధ కార్యక్రమాలు, పథకాలు, విజయాలను ఆరోగ్య పెవిలియన్ ప్రదర్శిస్తుంది. సమాచార కార్యక్రమాలు, ప్రాణ రక్షణ నైపుణ్యాలు, మధుమేహం, రక్తహీనత, రక్తపోటు, బీఎంఐ మొదలైన వాటిని తనిఖీ చేసుకునే, పరీక్షించుకునే వివిధ స్టాల్స్ కూడా ఆరోగ్య పెవిలియన్లో ఉన్నాయి.

## ఉత్తరాఖండ్లో ప్రారంభం కానున్న భారత్-అమెరికా సంయుక్త శిక్షణ విన్యాసాలు "యుద్ధ్ అభ్యాస్ 2022"

న్యూఢిల్లీ, నవంబర్ 15:18వ దఫా భారత్-అమెరికా సంయుక్త శిక్షణ విన్యాసాలు "యుద్ధ్ అభ్యాస్ 22" ఈ నెలలో ఉత్తరాఖండ్లో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ఏటా జరుగుతుంది. రెండు దేశాల సైన్యాల మధ్య అత్యుత్తమ పద్ధతులు, వ్యూహాలు, సాంకేతికతలు, విధానాలను పరస్పరం మార్చుకునే లక్ష్యంతో "యుద్ధ్ అభ్యాస్" చేపడుతున్నారు. 2021 అక్టోబర్లో, అలస్కాలోని ఎల్మెండోర్ఫ్ రిచర్డ్సన్ జాయింట్ బేస్లో గత దఫా విన్యాసాలు జరిగాయి.11వ ఎయిర్ బోర్న్ డివిజన్లోని 2వ బ్రిగేడ్కు చెందిన అమెరికా సైనికులు, అస్సాం రెజిమెంట్కు చెందిన భారత సైనికులు ఈ విన్యాసాల్లో పాల్గొంటారు. ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన 7వ అధ్యాయం ప్రకారం శిక్షణ కార్యక్రమం జరుగుతుంది. శాంతి పరిరక్షణ, అమలుకు సంబంధించిన అన్ని కార్యకలాపాలు ఈ కార్యక్రమంలో ఉంటాయి. ఉమ్మడి లక్ష్యాలను సాధించేందుకు రెండు దేశాల సైనికులు కలిసి పని చేస్తారు. మానవత సాయం, విపత్తు ఉపశమన (హెచ్ఏఆర్డీ) కార్యకలాపాలు కూడా ఈ శిక్షణలో భాగం. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు తక్షణం స్పందించి, వెంటనే సహాయక చర్యలను చేపట్టే శిక్షణలో రెండు దేశాల సైనిక దళాలు పాల్గొంటాయి.

రెండు దేశాల సైన్యాల వృత్తిపర నైపుణ్యాలు, అనుభవాల నుంచి పూర్తి ప్రయోజనం పొందేలా ఎంచుకున్న అంశాల మీద శిక్షణ విన్యాసాలు, నిపుణుల చర్చలు (ఈఏడీ) ఉంటాయి. సమీకృత యుద్ధ దళాల గుర్తింపు, నిఘా వ్యవస్థల ఏర్పాటు ఐ పనితీరు, రవాణా, పర్వత యుద్ధ నైపుణ్యాలు, క్షతగాత్రుల తరలింపు, కఠిన భూభాగాలు ఐ పరిస్థితుల్లో యుద్ధ వైద్య సహాయం వంటివి క్షేత్ర స్థాయి శిక్షణ కార్యక్రమంలో ఉన్నాయి. యుద్ధ ఇంజినీరింగ్, యూఏఎస్ఏ ప్రతిదాడి వ్యూహాలు, సమాచార కార్యకలాపాలు సహా పోరాట నైపుణ్యాల మార్పిడి, విన్యాసాలు ఈ కార్యక్రమంలో ఉంటాయి.

# కెజిబివి ఉపాధ్యాయినిల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తాం:చిక్కాల సతీష్,టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు.

మహబూబాబాద్, నవంబర్ 15:(నేటినిజం ప్రతినిధి): కెజిబివి ఉపాధ్యాయినిల సమస్యల పరిష్కారం కొరకై రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పెద్దవంగర కెజిబి పాఠశాల ముందు టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు చిక్కాల సతీష్ ఆధ్వర్యం లో ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరిగింది.

ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సోమారపు ఐలయ్య మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాల ఆడపిల్లలకు మంచి విద్యను అందించాలని ఉద్దేశ్యంతో స్థాపించిన కెజిబివిలలో పనిచేస్తున్న బోధన,బోధనేతర సిబ్బంది పనుల భారం వలన మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలనే సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయకుండా గురుకులాలకు ఏ మాత్రం తీసిపోకుండా పని చేయిస్తూ చాలీచాలని జీతాలు ఇస్తు శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు.ఉద్యోగ భద్రత లేకుండా,వైద్య సదుపాయాలు కల్పించకుండా కనీసం ఉన్న సెలవులు వాడుకోకుండ ఎన్నో ఆంక్షలు విధిస్తున్నారు.కావున ఇట్టి కాంట్రాక్ట్ పద్ధతిని తొలగించి రెగ్యులర్ ఉపాధ్యాయులుగా గుర్తించాలని,రాత్రి విధులు నుండి తప్పించి మాట్రిన్ లను నియమించాలని ,కళాశాలలుగా అప్గ్రేడ్ చేసిన చోట తక్షణమే అదనపు సిబ్బందిని నియమించాలని,అదనపు తరగతి గదులు నిర్మించాలని,విద్యార్థినిలకు సదుపాయాలు కల్పించాలని,అన్ని కె జి బి విద్యాలయాలలో నీటి,విద్యుత్తు మరియు పాఠశాల నిర్వహణ కొరకు నిధులు కేటాయించాలని లేని పక్షంలో ఆందోళనను మరింత ఉదృతం చేస్తామని అన్నారు.

నవంబర్ 26 న జిల్లా కేంద్రాలలో,డిసెంబర్ 3 న డైరెక్టర్ కార్యాలయం ముందు జరిగే నిరసన కార్యక్రమాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి దారవత్ దేవేందర్ నాయక్ టిపిటిఎఫ్ నాయకులు ప్రతాప్ రెడ్డి ,నరేష్,ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, యుగెందర్, వెంకటేశం, శ్రీనివాస్ కెజిబివి సిబ్బంది సైదమ్మ,కల్యాణి, స్రవంతి, సరిత, కల్యాణి, సంధ్యారాణి,రేణుక, సంధ్య, బోధనేతర సిబ్బంది మమత, విజయలక్ష్మి, సుజాత, పద్మ, జ్యోతి, సుమలత పాల్గొన్నారు.

# పిఐబికి చెందిన ఎలక్ట్రిక్ కార్ ఫ్లీట్ను ప్రారంభించిన సమాచార మరియు ప్రసారశాఖ



న్యూఢిల్లీ, నవంబర్ 15:ఈ రోజు ఇక్కడ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోకు చెందిన ఎలక్ట్రిక్ కార్ ఫ్లీట్ను మత్స్య, పశుసంవర్ధక ఐ పాడి పరిశ్రమ మరియు సమాచార ఐ ప్రసారాల శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్ ఎల్.మురుగన్ మాట్లాడుతూ ప్రధానమంత్రి దార్శనికతను స్ఫూర్తిగా తీసుకుని దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు వాటిని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి భారత ప్రభుత్వం బహుముఖ విధానాన్ని తీసుకుందని వ్యాఖ్యానించారు.

డాక్టర్ ఎల్. మురుగన్ మాట్లాడుతూ ఎలక్ట్రిక్ కార్ల డిమాండ్ను మరింత పెంచడానికి 2023 నాటికి భారత ప్రభుత్వంలోని అన్ని విభాగాలు కొనుగోలు చేసే లేదా అద్దెకు తీసుకున్న కార్లలో కనీసం మూడింట ఒక వంతు కార్లు ఎలక్ట్రిక్గా ఉండేలా భారత ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. ఆ లక్ష్యాన్ని అధిగమించి ఈరోజు 14 కార్లను భర్తీ చేసినందుకు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోని ఆయన ప్రశంసించారు.

# 2022 నవంబర్ 20వ తేదీ నుంచి 28వ తేదీ వరకు గోవాలో - 53వ భారత అంతర్జాతీయ చలనచిత్రోత్సవం

న్యూఢిల్లీ, నవంబర్ 15:53వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం - ఐ.ఎఫ్.ఎఫ్.ఐ., 2022 నవంబర్, 20వ తేదీ నుంచి 28వ తేదీ వరకు గోవాలో జరుగుతుంది. కళ, చలనచిత్రాలు, సంస్కృతి యొక్క సమ్మిళిత శక్తి, స్ఫూర్తిని కూడగట్టుకుని, ఈ వార్షిక చలన చిత్రోత్సవం, పెద్ద, పెద్ద ప్రముఖులను ఒక వేదిక పైకి తీసుకు వస్తుంది.

ఈ ఏడాది 79 దేశాల నుంచి 280 సినిమాలు ప్రదర్శించనున్నారు. భారతదేశానికి చెందిన 25 ఫీచర్ ఫిల్మ్ లతో పాటు, 20 నాన్-ఫీచర్ ఫిల్మ్ లను 'ఇండియన్ పనోరమ'లో ప్రదర్శించనున్నారు. కాగా, 183 చలన చిత్రాలు అంతర్జాతీయ ప్రోగ్రామింగ్ లో భాగంగా ప్రదర్శితమౌతాయి.

న్యూ ఢిల్లీలోని నేషనల్ మీడియా సెంటర్ లో జరిగిన కర్టెన్ రైజర్ ప్రెస్ కాన్ఫరెన్స్ లో కేంద్ర సమాచార, ప్రసార, మత్స్య, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ సహాయ మంత్రి డాక్టర్. ఎల్. మురుగన్ మాట్లాడుతూ, స్పానిష్ చిత్ర నిర్మాత కార్లోస్ సౌరా ను సత్యజిత్ రే జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా, ఐ.ఎఫ్.ఎఫ్.ఐ. లో ఎనిమిది చిత్రాల "రెట్రో స్పెక్టివ్" ఏర్పాటు చేస్తున్నట్లు కూడా ఆయన తెలియజేశారు. బెర్లిన్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో, స్పానిష్ చిత్ర నిర్మాత కార్లోస్ సౌరా, ఉత్తమ దర్శకునిగా, "గోల్డెన్ బేర్" పురస్కారంతో పాటు, "లా కాజా" మరియు "పెప్పర్ మింట్ ఫ్రాప్పే" చిత్రాలకు రెండు "సిల్వర్ బేర్" పురస్కారాలను అందుకున్నారు. అదేవిధంగా కేన్స్ చలన చిత్రోత్సవంలో "కారమెన్" కోసం బి.ఏ.ఎఫ్.టి.ఏ., మూడు అవార్డులతో పాటు, అనేక ఇతర అవార్డులను ఆయన అందుకున్నారు. ఈ సంవత్సరం దాదాసాహెబ్ఫాల్కే అవార్డు గ్రహీత యొక్క మూడు చిత్రాలు - తీస్రీ మంజిల్, దో బదన్, కటి పతంగ్ చిత్రాలను "ఆశా పరేఖ్ రెట్రోస్పెక్టివ్" లో ప్రదర్శించనున్నారు. ఈశాన్య భారతదేశానికి చెందిన చిత్రాలను ప్రోత్సహించే చర్యల్లో భాగంగా, మణిపురి సినిమా స్వర్ణోత్సవాన్ని పురస్కరించుకుని 5 ఫీచర్ ఫిలిం లు, 5 నాన్-ఫీచర్ ఫిల్మ్లు ప్రదర్శించనున్నారు.

ఈ వార్షిక ఉత్సవాల్లో డైటర్ బెర్నర్ దర్శకత్వం వహించిన ఆస్ట్రియా కు చెందిన "అల్మా ఐ ఆస్కార్" అనే చిత్రాన్ని ప్రారంభ చిత్రంగా, క్రిజ్ టోఫ్ జానుస్సీ చిత్రం "పర్ఫెక్ట్ నంబర్" అనే చిత్రాన్ని ముగింపు చిత్రంగా ప్రదర్శించనున్నారు.

ఈ ఉత్సవాలకు 'స్పాట్లైట్' దేశంగా ఉన్న ఫ్రాన్స్ కి చెందిన 8 సినిమాలను "కంట్రీ ఫోకస్ ప్యాకేజీ" కింద ప్రదర్శిస్తారు. 'హోమేజ్' విభాగంలో పదిహేను భారతీయ, ఐదు అంతర్జాతీయ చిత్రాలు ప్రదర్శిస్తారు. భారతరత్న లతా మంగేష్కర్; గాయకుడు, సంగీతకర్త బప్పి లాహిరి; కథక్ కళాకారుడు పండిట్ బిర్జు మహారాజ్; నటులు రమేష్ డియో, మహేశ్వరి అమ్మ; గాయకుడు కె.కె; దర్శకుడు తరుణ్; అస్సాం నటుడు నిపోన్ దాస్; రంగస్థల కళాకారుడు మజుందర్; గాయకుడు భూపిందర్ సింగ్ లకు నివాళులర్పిస్తారు.

అదేవిధంగా, అంతర్జాతీయ విభాగంలో, బాబ్ రాఫెల్సన్, ఇవాన్ రీట్మాన్, పీటర్ బొగ్డనోవిచ్, డగ్లస్ ట్రంబెల్, మోనికావిట్టి వంటి మేధావులకు కూడా ఈ సందర్భంగా నివాళులర్పిస్తారు. ప్రసార, సమాచార మంత్రిత్వ శాఖ చేపట్టిన '75 క్రియేటివ్ మైండ్స్ ఆఫ్ టుమారో' రెండవ ఎడిషన్ మరొక ఆకర్షణగా నిలుస్తుంది.

75 ఏళ్ల భారత స్వాతంత్ర్యానికి ప్రతీకగా 75 మంది సినీ నిర్మాతలను గుర్తించడం జరుగుతుంది. రాబోయే సంవత్సరాల్లో, దీన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ ఉత్సవాల్లో పాల్గొనే యువ ప్రతినిధుల సంఖ్య క్రమంగా పెరుగుతుందని భావించడం జరిగింది. వివిధ

# విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



కామారెడ్డి జిల్లా / లింగంపేట్, నవంబర్ 15, (నేటి నిజం ప్రతినిధి) కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండల కేంద్రంలోని పర్మల్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నిర్మలా మోహన్ ఫౌండేషన్ కామారెడ్డి ప్రతినిధులు సుమారు 300 నోటు పుస్తకాల పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ శ్రీకాంత్ శాస్త్రి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా చదువు మీద శ్రద్ధ ఉంచి మంచి మార్కులు, ఫలితాలను సాధించాలని వారు కోరారు. ప్రతి ఒక్క విద్యార్థి తను ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ఆ దిశగా చదువుకుంటూ సమాజంలో మంచి ఉన్నతమైన స్థానాన్ని పొందాలని వారు అన్నారు. అదేవిధంగా ఆరోగ్యంపై శ్రద్ధ ఉంచాలని, ప్రతి ఒక్కరూ క్రీడలపై కూడా పట్టు సాధించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు జి. నాగరాజు, ఉపాధ్యాయులు ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ శ్రీకాంత్ శశికాంత్, రవికాంత్, ప్రవీణ్ మరియు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు గోదావరి జిల్లా ఫార్మా కంపెనీలో పేలుడు..ముగ్గురు మృతి

అమరావతి: నవంబర్ 15: ఏపీలోని పరిశ్రమల్లో వరుసగా విషాద ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. వరుస ఘటనలు పరిశ్రమల్లో పనిచేసే కార్మిక, ఉద్యోగ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. తాజాగా తూర్పుగోదావరి జిల్లా గౌరీపట్నంలోని ఓ ఫార్మా కంపెనీలో మంగళవారం సాయంత్రం ప్రమాదం జరిగింది. మిథనాల్ ప్లాంట్‌లో భారీ పేలుడు సంబవించింది.

దీంతో కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు ముసలయ్య, రత్నబాబు, సత్యనారాయణ తీవ్రంగా గాయపడి మృతి చెందారు. పోలీసులు, పరిశ్రమల శాఖ అధికారులు ఫార్మా కంపెనీకి చేరుకుని ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాలను ఆస్పత్రికి తరలించారు.

# 800 కోట్లకు చేరుకున్న ప్రపంచ జనాభా

న్యూ డిల్లీ నవంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); యునైటెడ్ నేషన్స్ ప్రకారం ఇవాళ్టితో ప్రపంచ జనాభా 800 కోట్లకు చేరుకున్నది. అయితే మనీలాలోని టోండోలో ఇవాళ తెల్లవారుజామున 1.29 నిమిషాలకు ఓ అమ్మాయి పుట్టింది. ఆమెకు వినీస్ మబాన్సాగ్ అని పేరు పెట్టారు. డాక్టర్ జోస్ ఫాబెల్లా మెమోరియల్ హాస్పిటల్‌లో జన్మించింది. ప్రపంచంలో 8వ బిలియన్ వ్యక్తి పుట్టినట్లు పిలిప్పీన్స్‌కు చెందిన జనాభా, అభివృద్ధి సంఘం పేర్కొన్నది. ఆ పాపకు చెందిన ఫోటోలను తన ఫేస్‌బుక్ పేజీలో పోస్టు చేసింది. ప్రపంచ జనాభాకు వంద కోట్ల మంది కొత్తగా జత కావడానికి 12 ఏళ్లు పట్టినట్లు ఆ పేజీలో తెలిపారు. ఇక వచ్చే ఏడాది అత్యధిక జనాభా ఉన్న దేశాల్లో చైనాను ఇండియా దాటివేయనున్నట్లు పేర్కొన్నది.

# టిటిడికి విరాళంగా రూ.3.06 లక్షల విలువైన అపే క్లాసిక్ 435సిసి (డీజీల్) ఆటో

తిరుమల, నవంబర్ 15: (నేటినిజం ప్రతినిధి): నెల్లూరుకు చెందిన విజన్ ఆటో మొబైల్స్ మేనేజింగ్ పార్టనర్ పూర్ణచంద్ రూ.3.06 లక్షల విలువైన అపే క్లాసిక్ 435సిసి (డీజీల్) ఆటోను టీటీడీ కి అందజేశారు. శ్రీవారి ఆలయం ఎదుట జరిగిన ఈ కార్యక్రమంలో దాత ఈ మేరకు ఆటో తాళాలను శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో రమేష్‌బాబుకు అందజేశారు. తిరుమల శ్రీవారికి భక్తులు బంగారం, డబ్బులతో పాటూ వాహనాలను కూడా అందజేస్తుంటారు. గతంలో పలువురు భక్తులు స్వామివారికి లారీలు, కార్లు, బైక్‌లు అందజేసిన సంగతి తెలిసిందే. ఈ వాహనాలను టీటీడీలో సేవల కోసం ఉపయోగిస్తారు. కాగా తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. సోమవారం 69,814మంది భక్తుల శ్రీవారిని దర్శించుకున్నారు. 29,228మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. హుండీకి రూ.4.17 కోట్లు ఆదాయం వచ్చినట్లు టీటీడీ తెలిపింది. 31 కంపార్ట్‌మెంట్‌లలో భక్తులు వేచి ఉన్నారు. స్వామివారి సర్వ దర్శనానికి 36 గంటల సమయం పడుతోంది.





ఆహ్వానం

తెలుగుభాషా చైతన్య సమితి, శ్రీ త్యాగరాయ గానసభ, గోల్కొండ సాహితీ కళాసమితి, లక్ష్యసాధన ఫౌండేషన్, కలం స్నేహం, అక్షర కౌముది సేవా సంస్థ, ఆలూరి కల్చరల్ & సోషల్ ఆర్గనైజేషన్ పాలడుగు నాగయ్య కళాపీఠం, ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో



కార్తీక వైభవం - శివతత్త్వం



తేది : 17-11-2022, గురువారం, సా॥ 5.00 ని॥లకు
వేదిక : కళాలలిత కళావేదిక, శ్రీ త్యాగరాయ గానసభ చిక్కడపల్లి, హైదరాబాద్

ముఖ్యఅతిథి : శ్రీ దైవజ్ఞ శర్మ
సరస్వతీ ఉపాసకులు, సంఖ్యాశాస్త్ర నిపుణులు

సభాధ్యక్షులు : శ్రీ గంటా మనోహర రెడ్డి
ప్రముఖ కవి, విమర్శకులు

విశిష్ట అతిథి : శ్రీ కళా వి.ఎస్.జనార్దనమూర్తి
అధ్యక్షులు, శ్రీ త్యాగరాయ గానసభ

ప్రధాన ఉపన్యాసకులు : డా॥ బి.జయరాములు
ఆధ్యాత్మిక ప్రవచన కారులు
డా॥ మల్లాది వెంకటరామనాథ శర్మ
ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త

ఆత్మీయ అతిథులు : శ్రీమతి పాలడుగు సరోజినిదేవి
మోడల్ స్కూల్ జాయింట్ డైరెక్టర్

గౌరవ అతిథులు : శ్రీ రామకృష్ణ చంద్రమౌళి, ప్రముఖ కవి, విమర్శకులు
శ్రీ ప్రజ్ఞారాజు, లక్ష్యసాధన ఫౌండేషన్
శ్రీ మల్లెపూల వెంకటరమణ, సామాజిక వేత్త
శ్రీ అర్ధచంద్ర ప్రకాశ్ రెడ్డి
గోల్కొండ సాహితీ కళాసమితి అధ్యక్షులు

ఆహ్వానించువారు

తులసి వెంకటరమణాచార్యులు
అక్షర కౌముది సేవాసంస్థ ఛైర్మన్

పి. బడేసాబ్
తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షులు

డా. ఆలూరి విల్సన్

శ్రీమతి ఎస్.ఇందిర

కవి సమ్మేళనం నిర్వహణ
డా॥ రాధాకుసుమ


# జన్ జాతీయ గౌరవ దివస్ ద్వారా దేశం యొక్క ఆదివాసీవారసత్వం పట్ల గౌరవాన్ని వ్యక్తం చేయడం, అలాగే ఆదివాసి సముదాయం అభివృద్ధి కోసంసంకల్పం

న్యూఢిల్లీ, నవంబర్ 15:భగవాన్ బిర్ సా ముండా మరియు కోట్ల కొద్దీ జనజాతీయ శూరులు కన్న కలల ను నెరవేర్చడం కోసం దేశ ప్రజలు 'పంచ ప్రాణా'ల అండదండల తో ముందుకు సాగిపోతున్నారు అని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. "జన్ జాతీయ గౌరవ్ దివస్ మాధ్యం ద్వారా దేశం యొక్క ఆదివాసి వారసత్వం పట్ల సమ్మానాన్ని వ్యక్తం చేయడం తో పాటు గా ఆదివాసి సముదాయం యొక్క అభివృద్ధి కై సంకల్పాన్ని తీసుకోవడం అనేవి ఈ శక్తి లో ఓ భాగం గా ఉంది", అని ఆయన అన్నారు. జన్ జాతీయ గౌరవ్ దివస్ సందర్భం లో ప్రధాన మంత్రి ఒక వీడియో సందేశం మాధ్యం ద్వారా దేశ ప్రజల కు ఈ రోజు న శుభాకాంక్షల ను వ్యక్తం చేశారు.

భగవాన్ బిర్ సా ముండా కు ప్రధాన మంత్రి శ్రద్ధాంజలి ని సమర్పించారు. నవంబర్ 15వ తేదీ అనేది ఆదివాసి సంప్రదాయాన్ని ఒక ఉత్సవం గా జరుపుకొనే రోజు అని ప్రధాన మంత్రి అన్నారు. ఎందుకంటే భగవాన్ బిర్ సా ముండా కేవలం మన స్వాతంత్ర్య సమరం లో ఒక వీరుడు మాత్రమే కాదు, ఆయన మన ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక శక్తి కి ఒక వాహకం గా ఉండేవారు అని ప్రధాన మంత్రి అన్నారు.

స్వాతంత్ర్య సమరం లో ఆదివాసి సముదాయం అందించిన తోడ్పాటు ను ప్రధాన మంత్రి గుర్తు కు తెచ్చారు. అంతేకాకుండా, ఆదివాసి సముదాయం పాలుపంచుకొన్న కీలకమైన ఉద్యమాల ను మరియు స్వాతంత్ర్యం కోసం వారు సలిపిన యుద్ధాల ను ఆయన స్మరించుకొన్నారు. తిలక్ మాంఝీ గారి నాయకత్వం లో సాగిన దామిన్ సంగ్రామ్, బుద్ధు భగత్ గారి ఆధ్వర్యం లో జరిగిన లర్ కా ఆందోళన్, సిద్ధు-కాన్హూ క్రాంతి, తానా భగత్ ఉద్యమం, బేగ్ డా భీల్ ఉద్యమం, నాయక్ డా ఉద్యమం, సంత్ జోరియా పరమేశ్వర్ మరియు రూప్ సింహ్ నాయక్, లిమ్ డి దాహోద్ పోరు, మాన్ గఢ్ లో గోవింద్ గురు జీ, ఇంకా అల్లూరి సీతారామరాజు సారథ్యం లో రంప ఉద్యమం లను ప్రధాన మంత్రి జ్ఞప్తి కి తెచ్చుకొన్నారు.

ఆదివాసి సముదాయం యొక్క తోడ్పాటు ను గుర్తించి, మరి వాటిని ఒక ఉత్సవ రూపం లో జరుపుకోవడానికి తీసుకొన్న చర్యల ను గురించి ప్రధాన మంత్రి వివరించారు. దేశం లో వివిధ ప్రాంతాల లో ఆదివాసి వస్తు సంగ్రహాలయాల ను గురించి, అలాగే జన్ ధన్, గోబర్ ధన్, వన్ ధన్, స్వయం సహాయక సమూహాలు, స్వచ్ఛ్ భారత్, పిఎమ్ ఆవాస్ యోజన, మాతృత్వ వందన యోజన, గ్రామీణ్ సడక్ యోజన, మొబైల్ కనెక్టివిటీ, ఏకలవ్య పాఠశాల లు, అటవీ ఉత్పత్తుల లో 90 శాతం వరకు ఉత్పత్తుల కు ఎమ్ఎస్ పి, సికిల్-సెల్ అనీమియ, ఆదివాసి పరిశోధన సంస్థ లు, కరోనా సంబంధి ఉచిత టీకామందు మరియు మిశన్ ఇంద్రధనుష్ వంటి పథకాలు దేశం లో ఆదివాసి సముదాయాని కి పెద్ద ఎత్తున ప్రయోజనాల ను అందించాయి అని ఆదివాసి సమాజ్ యొక్క పరాక్రమాన్ని గురించి, సాముదాయిక జీవనం గురించి ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రస్తావించారు. ఈ ఘనమైన వారసత్వం నుండి నేర్చుకొని భారతదేశం తన భవిష్యత్తు ను తీర్చిదిద్దుకోవలసి ఉంది. ఇందుకు గాను జన్ జాతీయ గౌరవ్ దివస్ ఒక అవకాశం గా, ఒక మాధ్యం గా తప్పక రూపొందుతుందని నేను తలుస్తున్నాను అంటూ ప్రధాన మంత్రి తన సందేశాన్ని ముగించారు.

# సీఎం కేసీఆర్ ఆదేశాలతో సజావుగా ధాన్యం కొనుగోళ్లు : మంత్రి గంగుల

హైదరాబాద్, నవంబర్ 15 ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయని పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ఇదేరోజు గత సంవత్సరం కంటే 83వేల మెట్రిక్ టన్నులు అధికంగా ధాన్యం సేకరణ చేశామని వెల్లడించారు. వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై మంగళవారం హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు .

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని, మాయిశ్చర్ మిషన్లు, ప్యాడిక్లీనర్లు, గన్నీబ్యాగ్‌లు సరిపడినంత అందుబాటులో ఉన్నాయని వివరించారు. సోమవారం వరకూ 1,32,989 మంది రైతుల నుంచి 8.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని వెల్లడించారు. నవంబర్, డిసెంబర్ మాసాల్లోనే వానాకాలం ధాన్యం సేకరణ



అధికంగా జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కోతలకు అనుగుణంగా 4579 కొనుగోలు కేంద్రాలను తెరిచామని, అవసరాల మేరకు మరిన్ని ఏర్పాటు చేసుకోవ డానికి జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు ఇచ్చామన్నారు.దేశంలో కేవలం తెలంగాణ రాష్ట్రం మాత్రమే కనీస మద్దతు ధర గ్రేడ్ఏ రూ. 2,060, కామన్ రకానికి రూ. 2,040 లు చెల్లిస్తూ ధాన్యం సేకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ శాఖ కమిషనర్ వి.అనిల్ కుమార్, డిప్యూటీ కమిషనర్ రుక్మిణి, పౌరసరఫరాల సంస్థ జీఎం రాజారెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# లోహాల రంగంలో భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడానికి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడానికి కృషి

న్యూఢిల్లీ, నవంబర్ 15:లోహ రంగంలో భారతదేశం స్వయం సమృద్ధి సాధించేలా స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని కేంద్ర ఉక్కు గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే మెటలర్జిస్టులకు పిలుపునిచ్చారు. ఈరోజు హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెటల్స్ (ఐఐఎం) 76వ వార్షిక సాంకేతిక సమావేశాన్ని (ఏటీఎం) ప్రారంభించిన మంత్రి, భారత పరిశ్రమ ప్రపంచ అగ్రగామిగా ఉండేందుకు మార్గం సుగమం చేసేందుకు అనువైన వాతావరణాన్ని సృష్టించడంపై ప్రభుత్వం శ్రద్ధగా దృష్టి సారించిందన్నారు. ఆత్మనిర్భర్ లక్ష్యాల సాధనకు ప్రధాన ప్రోత్సాహకంగా ప్రకటించిన భారతదేశంలో స్పెషాలిటీ ఉక్కు ఉత్పత్తిని పెంపొందించేందుకు రూ.6322 కోట్ల ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక పథకం కింద యూనిట్లను ఏర్పాటు చేసేందుకు అనేక ఉక్కు కంపెనీలు ఆసక్తి చూపి దరఖాస్తులను సమర్పించాయని ఆయన చెప్పారు. ప్రపంచంలోనే అత్యధిక లభ్యత యుటిలిటీ కారణంగా లోహాల సౌభ్రాతృత్వంలో స్టీల్ ప్రీమియర్ స్థానాన్ని ఆక్రమించిందని, దాని తర్వాత అల్యూమినియం ఉందని మంత్రి పేర్కొన్నారు.

కొన్ని వర్గాల స్టీల్స్ కోసం భారతదేశం ఇప్పటికీ దిగుమతులపై ఆధారపడి ఉందని ఆయన ప్రేక్షకులకు గుర్తు చేశారు.

మెటలర్జికల్ ఉ మెటీరియల్ సైన్స్‌కు సంబంధించిన తాజా పరిణామాలు, సవాళ్లు పరిష్కారాల గురించి పరిశోధనా ప్రయోగశాలలు, పరిశ్రమలు విద్యాసంస్థల మధ్య బలమైన పరస్పర చర్యను ఈ కార్యక్రమం పెంపొందిస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. కులస్తే ఐఐఎం ఏటీఎం మెటలర్జికల్ మెటీరియల్ సైన్స్ కమ్యూనిటీకి ఒక ప్రీమియర్ టెక్నికల్ ఈవెంట్ అని, ఏటీఎం లో చాలా మంది విద్యార్థులు కూడా పాల్గొంటున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు.

ఈ ఏటీఎంలో శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు పరిశ్రమల ప్రముఖులతో కూడిన 900 మందికి పైగా ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ ఈవెంట్‌లో భాగంగా, "యాక్సిలరేటెడ్ మెటీరియల్స్ డిజైన్ అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్: సైంటిఫిక్ ఉ టెక్నలాజికల్ దృక్పథం" అనే అంశంపై అంతర్జాతీయ సింపోజియం జరిగింది, ఇందులో ప్రముఖ నిపుణులు తమ స్పెషలైజేషన్ విభాగంలో ప్రత్యేక ఉపన్యాసాలు ఇచ్చారు. ఏటీఎంలో భాగంగా డెడికేటెడ్ పోస్టర్ సెషన్ మెటాలోగ్రాఫిక్ కాంటెస్ట్ కూడా నిర్వహిస్తున్నారు. ఈ రంగంలోని చాలా ముఖ్యమైన సమస్యలపై చర్చ కోసం పరిశ్రమ విద్యారంగ నిపుణుల కోసం ప్రత్యేక సెషన్‌ను నిర్వహిస్తున్నారు.

# ఖరీఫ్‌లో తగ్గిన వరి సేద్యం.. మద్దతు ధర లేక నష్టపోతున్న రైతులు

అమరావతి: నవంబర్ 15: ఖరీఫ్‌లో వ్యవసాయశాఖ నిర్దేశించిన లక్ష్యం కన్నా వరి సాగు విస్తీర్ణం తగ్గింది.. ఆ మేరకు దిగుబడి తగ్గింది.. దీంతో ధాన్యం సేకరణ లక్ష్యాన్ని కూడా ప్రభుత్వం తగ్గించింది.. అన్నీ తగ్గితే ధర పెరగాలి.. ధర పెరగకపోగా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కూడా దక్కటం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిల్లర్లకూ, ఇతర మధ్యవర్తులకు ప్రమేయం లేకుండా ప్రతి ధాన్యం గింజను ఆర్బీకేల పరిధిలో పౌరసరఫరాల శాఖ కొనుగోలు చేయాలని ప్రభుత్వం ప్రకటించిన లక్ష్యం ఆచరణలో నీరుగారిపోతోంది. ధాన్యం సేకరణ కోసం ఆర్బీకేల పరిధిలో కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించినా అవి ఆశించిన సంఖ్యలో అందుబాటులోకి రాలేదు. ప్రారంభమైన కొనుగోలు కేంద్రాలు కూడా పూర్తిస్థాయిలో కార్యకలాపాలు నిర్వహించటం లేదని రైతులు చెబుతున్నారు. గోతాల సమస్య, కల్లాల వద్దే ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆచరణకు నోచుకోకపోవటంతో ధాన్యాన్ని మధ్యవర్తుల ద్వారా రైతులు వ్యాపారులకు అమ్మేస్తున్నారు. దీన్ని అవకాశంగా తీసుకున్న వ్యాపారులు ధాన్యం బస్తాకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కన్నా కనిష్టంగా రూ 300 తగ్గించి కొనుగోలు చేస్తున్నారు.

అక్కడికక్కడే రైతులకు నగదును చెల్లిస్తూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించుకుపోతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల ప్రకారం 75 కిలోల ధాన్యానికి రూ 1530 రావాల్సి ఉండగా బయట మార్కెట్లో వ్యాపారులు రూ.1200కు మించి చెల్లించటం లేదు. వరి కోతలు ప్రారంభమైన కొన్ని ప్రాంతాల్లో ధాన్యం దిగుబబడులు వస్తున్నాయి..కొన్ని చోట్ల వానలు, మరికొన్ని చోట్ల ముసురులు కమ్ముకోవటంతో ధాన్యాన్ని నిల్వ చేయటం సమస్యగా మారింది. నూర్పిడి చేసిన ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా ఇళ్లకు చేర్చటం.. ఇంటికి చేరిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకూ, వర్షాలు వస్తే పరదా పట్టలతో కాపాడుకునేందుకు అనవసరమైన ఖర్చును భరించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో మార్కెట్లో వచ్చిన కాడికి ధాన్యాన్ని అమ్మేందుకే రైతులు మొగ్గు చూపుతున్నారు. వరి కోతలు ప్రారంభమైన అన్ని ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించటంతో పాటు ముందుగా చెప్పినట్టు కల్లాల వద్దే కొనుగోలును ప్రారంభిస్తే ఊరట లభించి ఉండేదని రైతులు చెబుతున్నారు.

భారీగా తగ్గిన సేకరణ లక్ష్యం

గత ఏడాది ఖరీఫ్ తో పోలిస్తే ధాన్యం సేకరణ లక్ష్యాన్ని ప్రభుత్వాన్ని భారీగా తగ్గించింది. గత ఏడాది 40.31 లక్షల టన్నుల ధాన్యాన్ని ఆర్బీకేల పరిధిలో కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించగా ఈ ఏడాది సేకరణ లక్ష్యాన్ని 34 లక్షల టన్నులకు తగ్గించారు. దీంతో గత ఏడాది ఖరీఫ్ తో పోలిస్తే 6.3 లక్షల టన్నుల సేకరణ తగ్గింది. ఖరీఫ్ సాగు విస్తీర్ణాన్ని 39 లక్షల ఎకరాలుగా ప్రకటించినా ఆ స్థాయిలో రైతులు సాగు చేయలేదు. 36 లక్షల ఎకరాల్లోనే వరి పండించినట్టు తాజా అంచనా. ఈ మేరకు దిగుబడి తగ్గే అవకాశం ఉండటంతో ప్రభుత్వం కూడా ధాన్యం సేకరణ లక్ష్యాన్ని తగ్గించింది. ఈనెల 14 సోమవారం వరకు ప్రభుత్వం ప్రకటించిన లెక్కల ప్రకారం 1129 మంది రైతుల నుంచి 15.49 కోట్ల విలువైన 7,592 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది. ప్రభుత్వం ముందుగా ప్రకటించినట్టు కల్లాల వద్దే కొనుగోలు చేయటం, సరిపడా గోతాలు సమకూర్చటం, కూలీ, రవాణా ఖర్చులను కూడా భరించి ధాన్యాన్ని తరలించే ప్రక్రియ అన్ని ప్రాంతాల్లో నూటికి నూరుశాతం అమలైతే తమ కష్టాలు కొంత గట్టెక్కుతాయని రైతులు చెబుతున్నారు. ప్రత్యేకించి నూర్పిళ్ళు మొదలై ధాన్యం దిగుబడులు ముమ్మరమైన ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కల్లాల వద్ద ధాన్యం కొనుగోలు చేసే ప్రక్రియను తక్షణం ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

# దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరికీ హాస్టల్ వసతి

హైదరాబాద్ నవంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి తో నిజాం కాలేజీ విద్యార్థుల చర్చలు ముగిశాయి. హాస్టల్ కేటాయింపు విషయంలో ఓయూ వీసీ, నిజాం కాలేజీ ప్రిన్సిపాల్‌పై మంత్రి సబిత ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరికీ హాస్టల్ కేటాయించాలని ఓయూ వీసీ, నిజాం కాలేజీ ప్రిన్సిపాల్‌కు మంత్రి సబితా ఆదేశాలు ఇచ్చారు.

# ఉపాధి హామీ రద్దుకు కేంద్రం కుట్ర : తెలంగాణ, కేరళ మంత్రుల ఆందోళన




హైదరాబాద్, నవంబర్ 15 జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం కుట్రలు పన్నుతుందని తెలంగాణ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, కేరళ గ్రామీణాభివృద్ధి మంత్రి ఎంబీ రాజేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం పై కేంద్ర వైఖరికి నిరసనగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ' గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు ? సవాళ్లు 'అనే అంశం పై హైదరాబాద్ రవీంద్ర భారతిలో మంగళవారం సెమినార్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ కొంతకాలంగా కేంద్రం ఉపాధి హామీ పథకంలో కఠిన నిబంధనలు విధిస్తూ ఇజీఎస్ అమలులో దేశంలోనే ముందు వరుసలో ఉన్న తెలంగాణ, కేరళ రాష్ట్రాలపై కక్షపూరితంగా ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆరోపించారు. ఇజీఎస్ అమలులో ఇప్పటి వరకు దేశంలోనే తెలంగాణ, కేరళ రాష్ట్రాలు ప్రథమస్థానంలో ఉన్నాయని, కక్షపూరితంగా ఈ రాష్ట్రాలను కేంద్రం ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆరోపించారు. ఇప్పటికే పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంపై కక్ష కట్టి ఆరు నెలలుగా ఉపాధి హామీ పథకాన్ని ఆ రాష్ట్రంలో నిలిపివేశారని పేర్కొన్నారు.

బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాలు ఛత్తీస్ గఢ్, రాజస్థాన్, పంజాబ్ లో ఇప్పటికే పర్యవేక్షక టీంల పేరిట వేధింపులు మొదలు పెట్టిందని దుయ్యబట్టారు. తెలంగాణలో 2014 నుంచి 2018 వరకు కేవలం 3 టీం ల ను పంపిస్తే, ఈ ఏడాది 18 టీం లను పంపించి లేని తప్పులను ఎత్తి చూపి, పేదల నోట్లో మట్టి కొట్టాలని చూస్తుందని మంత్రి దయాకర్‌రావు ఆరోపించారు. ఇజీఎస్ ద్వారా రాష్ట్రాలు ప్రజలకు ఉపయోగ పడే పనులు చేస్తుంటే అభ్యంతరాలు వ్యక్తం చేయాడం శోచనీయమని వెల్లడించారు. ఇజీఎస్‌లో రైతు కల్లాలు తెలంగాణాలో కడుతుంటే రైతులకు అవసరమా అని ప్రశ్నిస్తుందని తీర ప్రాంత రాష్ట్రాల్లో చేపలు, రొయ్యలు ఎండ బెట్టుకోవడానికి అనుమతించడం వివక్ష కారణం కాదా అని ప్రశ్నించారు.

కూలీలకు పనిముట్ల విషయంలోనూ కొర్రీలు పెడుతుందని ఆరోపించారు. ఉపాధి హామీ పై కేంద్ర వైఖరి కి నిరసనగా జాతీయ స్థాయిలో రాష్ట్రాల సమష్టి పోరాటం చేయవలిసిన అవసముందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. ఈ సెమినార్ లో వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ , సీపీఎం జాతీయ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘాల బాధ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్మికులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో క్రైమ్ రేట్ తగ్గింది : ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్



అమరావతి: నవంబర్ 15:విశాఖలో క్రైమ్ రేట్ తగ్గిందని, లోక్ అదాలత్ లో 47 వేల ఎఫ్ ఐఆర్ కేసులు పరిష్కరించడం జరిగిందని ఏపీ డీజీపీ రాజేంద్రనాథ్ అన్నారు. లక్ష వరకు పెట్టీ కేసులు పరిష్కారం అయ్యాయి. సుమారు 1,500 కేసుల్లో 1,30,000 కేజీల గంజాయి పట్టుకున్నామన్నారు. ఉడా చిల్డ్రన్స్ ఎరినా థియేటర్ లో జిల్లా పోలీస్ యంత్రాంగంతో డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏఓబీలో మావోయిజం యాక్టివ్ లో ఉందన్నారు. సైబర్ కేసులపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం అన్నారు. సైబర్ క్రైమ్ సెల్ ను మరింత అప్‌గ్రేడ్ చేయడం జరుగుతుందన్నారు. పోలీసులు రాజకీయాలకు అతీతంగా విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. అనంతరం అనంతపురం రేంజ్ డీఐజీ రవి ప్రకాశ్ మాట్లాడుతూ? అలిపిరి పీఎస్ పరిధిలో భక్తుల ముసుగులో గుర్తు తెలియని వ్యక్తులు అధికంగా ఉంటారు కాబట్టి అక్కడి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. గతంతో పోల్చితే అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు తగ్గాయి. తిరుపతి సిటీలో నేరాలు జరిగేందుకు అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వెంటనే 100 కి కాల్ చేసి తెలపాలని, 5 నిమిషాల్లో పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుంటున్నారని తెలిపారు.

# మీ పాదాలపై పడి బిచ్చమడగాలా?

## -ప్రధానిని ఉద్దేశించి మమత ఘాటు వ్యాఖ్యలు

కోల్‌కతా నవంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి రావాల్సిన వస్తు సేవల పన్ను బకాయిలు, వివిధ కేంద్ర పథకాల సొమ్ములు ఇవ్వడం లేదని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ విరుచుకుపడ్డారు. ఝూగ్రామ్‌లో మంగళవారం జరిగిన గిరిజన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ, 100 రోజుల ఉపాధి హామీ పథకం నిధులు తప్పనిసరి అని, దీనిపై ఏడాది క్రితం ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రిని కలుసుకున్నానని చెప్పారు. ఇంతకంటే ఏమి చేయాలి? నేను మీ పాదాలపై పడి బిచ్చమడగాలా? అని ప్రధానిని ఉద్దేశించి మమత ఘాటు వ్యాఖ్యలు చేశారు. "మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా? లేక భారతదేశం ఏక పార్టీ దేశంగా మారిందా? అని మమత ప్రశ్నించారు.

"మాకు మీరు బకాయి పడ్డ సొమ్ములు ఇవ్వండి. అది మా సొమ్ము. లేదంటే జీఎస్‌టీని రద్దు చేయండి. 100 రోజుల ఉపాధి హామీ పథకం డబ్బులు చెల్లించండి. లేదా కుర్చీ దిగపొండి" అని సీఎం అన్నారు. బెంగాల్‌కు నిధులు ఆపేస్తామంటూ బెదరిస్తున్నారనీ, అప్పుడు తాము కూడా జీఎస్‌టీ ఆపేస్తామని ఆమె తెగేసి చెప్పారు. "మీరు ఇక్కడ పన్నులు వసూలు చేయలేరు. మాకు చట్టబద్ధంగా రావాల్సిన బకాయిలు తొక్కిపెట్టలేరు.

బెంగాల్ ప్రజలకు చట్టబద్ధంగా రావాల్సిన బకాయిలను ఎంతమాత్రం మీరు నిరాకరించలేరు" అని సీఎం అన్నారు.అవినీతిని దృష్టిలో ఉంచుకునే వివిధ పథకాల కింద పశ్చిమబెంగాల్‌కు ఇవ్వాల్సిన నిధులను కేంద్రం నిలిపివేసిందని బీజేపీ నేత సువేందు అధికారి చేసిన వ్యాఖ్యలపై మమత మండిపడ్డారు. బెంగాల్ ప్రజలను ఇలాగే అవమానిస్తూ పోతే ఏదో ఒక రోజు ఇలాంటి రాజకీయనేతలు జీరో అవుతారని హెచ్చరించారు. 100 రోజుల పని పథకం కానీ, గ్రామీణ సడక్ యోజన కానీ, బెంగాల్ ఆవాస్ యోజన కానీ.. పథకం ఏదైనా అగ్ర రాష్ట్రాల జాబితాలో పశ్చిమబెంగాల్ ఉంటుందని చెప్పారు. రాష్ట్రానికి దక్కాల్సిన హక్కులు కానీ, బకాయిలు కానీ రాకుంటే రోడ్లపైకి వచ్చి బైఠాయింపు ధర్నాలకు దిగాలని ఝూగ్రామ్ గిరిజనులను మమత కోరారు.

# మగ్గం వర్క్‌లో ఉచిత శిక్షణ

మెదక్, నవంబర్ 15: నేటినిజం ప్రతినిధి):మగ్గం వర్క్ నేర్చుకొని నెలకు 20,000 నుండి 40,000 వరకు సంపాదించాలని ఆసక్తి మీకు ఉందా ? అయితే స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం సంగారెడ్డి లో నెలరోజుల పాటు గ్రామీణ మహిళలకు మగ్గం వర్క్ లో ఉచిత శిక్షణ వినియోగించుకొండి... నవంబర్ 28 నుండి ప్రారంభం మెదక్, సంగారెడ్డి జిల్లాలకు చెందిన మహిళలకు (18 సం నిండి ఉండి 45 సం లోపు) ఉచిత భోజనం, ఉచిత వసతితో ఉచితంగా శిక్షణ..... మరియు ఉచితంగా మగ్గం వర్క్ టూల్ కిట్ ఇవ్వనున్నట్లు ూాఃఖీూఇఎ డైరెక్టర్ వంగా రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేసారు.కావలసిన ధ్రువపత్రాలు:1.రేషన్ కార్డ్ జిరాక్స్2.ఆధార్ కార్డ్ జిరాక్స్3.10విష్ర క్లాస్ మెమో జిరాక్స్ . 4. నాలుగు జూజీబజూనీతీబి బతీఎవ జూప్త్రనీబీనీబ.పూర్తి వివరాలకు 9704446956,9490129839, 08455-271321 నెంబర్ ల లో సంప్రదించగలరు.

# క్రిస్మస్ వేడుకలపై మంత్రి కొప్పుల సమీక్షా సమావేశం



హైదరాబాద్, నవంబర్ 15క్రిస్మస్ వేడుకలపై సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా క్రైస్తవ కుటుంబాలకు నాణ్యమైన దుస్తులు పంపిణీ చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రిస్టియన్లలోని అతి బీద కుటుంబాలకు 2.25 లక్షల చీరలు పంపిణీ చేయాలని సూచించారు.

డిసెంబర్ మొదటి వారంలో క్రిస్మస్ వేడుకలకు సంబంధించిన సమావేశాలు ఏర్పాటు చేయాలని, ఈ సందర్భంగా దుస్తులు పంపిణీ చేయాలని ూాఅూ అధికారులను మంత్రి ఆదేశించారు.

ఈ సమావేశంలో తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ రాజీవ్ సాగర్, మైనారిటీ కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ హెచ్ఎం నదీమ్, రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్ ఏకే ఖాన్, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఎమ్‌డీ కాంతి వెస్లీ, మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ కాసిం, ూాఅూ జేడీ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేకపోయినా.. మహిళలని రోడ్డు దాటించిన వ్యక్తి..

న్యూఢిల్లీ, నవంబర్ 15:చాలా మంది రోడ్డుని దాటాలంటే కన్ఫ్యూజ్ అయిపోతుంటారు..మహిళలు..పెద్దవారయితే మరీను. హైదరాబాద్ లో ట్రాఫిక్ ఎంతలా ఉంటుందో అక్కడ వుండేవారికి తెలుస్తుంది..అయితే ఫుట్ పాతలన్నీ కబ్జాలు అవుతుండటం.. చిన్న వ్యాపారాలన్నింటికీ కూడా ఫుట్ పాత్ లే కేంద్రాలుగా మారుతుండటంతో ట్రాఫిక్ సమస్య కత్తి మీద సాములా మారుతోంది. సరిగా పని చేయని సూచికలు? వేగంగా దూసుకొచ్చే వాహనాలను తప్పించుకునే ప్రయత్నంలో ఎంతోమంది ప్రాణాలను కోల్పోవాల్సిన దుస్థితి నెలకొంది. హెల్మెట్ ధరించకుండా ఎంతో మంది వాహనదారులు ప్రాణాలు కోల్పోతున్నారని ట్రాఫిక్ పోలీసులు చెబుతుంటారు. అయితే అదేస్థాయిలో రోడ్డును దాటుతూ అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నా ఎవరూ పట్టించుకోక పోవడం శోచనీయంగా మారుతోంది.

ఇలాంటి సమయంలో ఒక వీడియో అందరికీ కనువిప్పు కలిగించేలా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోలో ఇద్దరు మహిళలు రోడ్డు దాటేందుకు ఇబ్బందులు పడుతుంటారు. ఒక మహిళ చేతిలో చిన్నారి కూడా ఉంది. ఈ పాదచారులు రోడ్డును దాటేందుకు యత్నిస్తుండగా వేగంగా వాహనాలు అటువైపు దూసుకొస్తూ ఉంటాయి. దీంతో వారు రోడ్డు దాటేందుకు నానా ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఈ సమయంలోనే ఓ మతిస్థిమితం సరిగా లేని వ్యక్తి వారిని రోడ్డును దాటేందుకు ప్రయత్నిస్తాడు. ఎట్టకేలకు వారిని రోడ్డును దాటించడంతో మహిళలు హమ్మయ్యా అనుకుంటూ అక్కడి నుంచి వెళ్లిపోతారు. ఇందుకు సంబంధించిన వీడియోను నెటిజన్లు తెగ వైరల్ చేస్తున్నారు.

# ఎమ్మెల్యేల కొనుగోలు కేసు దర్యాప్తును సీబీఐకి ఇవ్వడానికి నిరాకరించిన హైకోర్టు

హైదరాబాద్ నవంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : టీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు కేసు దర్యాప్తును సీబీఐకి ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ నేతృత్వంలో ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఆధ్వర్యంలోనే దర్యాప్తు కొనసాగించాలని హైకోర్టు సిజే ధర్మాసనం ఆదేశించింది. దర్యాప్తు పారదర్శకంగా జరగాలని ఆదేశించింది. మీడియా, రాజకీయ నాయకులకు దర్యాప్తు వివరాలు వెల్లడించొద్దని సూచించింది. దర్యాప్తు పురోగతి నివేదికను ఈ నెల 29న సమర్పించాలని కోర్టు ఆదేశించింది. సీబీఐతో కేసు విచారణ జరిపించాలని భాజపా నేత ప్రేమేందర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే.

ఆహ్వానం
శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్
సాహితీ జిగీష
శ్రీ త్యాగరాయ గానసభ
సంయుక్త ఆధ్వర్యంలో
ప్రముఖ సాహితీ వేత్త, ప్రిన్సిపాల్
డా॥ పి.వి. ఉమాశశి
రచించిన
వర్తమాన తెలుగు దినపత్రికలలో భాషా విశేషాలు
భారతం పంచనాయకం
గ్రంథాల ఆవిష్కరణ మహోత్సవం
తేది : 21-11-2022 సోమవారం సా॥ 5-30 గం॥లకు
వేదిక : శ్రీ త్యాగరాయ గానసభ, కళాసుబ్బారావు కళావేదిక, హైదరాబాద్
ముఖ్య అతిథి, గ్రంథావిష్కర్త :
డా॥ కె.వి. రమణాచారి ఐ.ఎ.ఎస్. (రి.)
తెలంగాణ ప్రభుత్వ సలహాదారు
సభాధ్యక్షులు :
శ్రీ మరుమాముల దత్తాత్రేయ శర్మ
విశ్రాంత ప్రధానాచార్యులు
విశిష్ట అతిథి :
లయన్ శ్రీ కళా వి.ఎస్. జనార్దనమూర్తి
అధ్యక్షులు, శ్రీ త్యాగరాయ గానసభ
ఆత్మీయ అతిథులు :
ఆచార్య స్వరాజ్య లక్ష్మి,
విశ్రాంత ఆచార్యులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం
ఆచార్య గౌరీశంకర్,
విశ్రాంత రిజిస్ట్రార్, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
ఆచార్య వి. నిత్యానందరావు,
విశ్రాంత ఆచార్యులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం
శ్రీమతి కళా శారద, ప్రధాన కార్యదర్శి, శ్రీ త్యాగరాయ గానసభ
రఘుశ్రీ, కార్యదర్శి, మానస ఆర్ట్
బండారుపల్లి రామచందర్ రావు, అధ్యక్షులు, మానస ఆర్ట్
డా॥ పి.లలితవాణి, కార్యదర్శి, సాహితీ జిగీష

# మన ఆయుర్వేదం ప్రపంచమంతటా విస్తరించడం ఆనందదాయకం : కేవీ రమణాచారి



హైదరాబాద్, నవంబర్ 15ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా వుండాలనే సంకల్పంతో నెలకొల్పిన అందరికి ఆయుర్వేదం సంస్థ ఇప్పుడు ప్రపంచమంతటా విస్తరించడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందని తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కేవీ రమణా చారి పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏల్చూరి ఆయుర్వేద ప్రయివైట్ లిమిటెడ్ సంస్థ లోగోను రమణాచారి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా రమణాచారి మాట్లాడుతూ.. డాక్టర్ ఏల్చూరి ఆయుర్వేద వారసత్వాన్ని ఆయన తనయుడు డాక్టర్ రాజా రంజిత్ కొనసాగించడం, ఆయుర్వేద ప్రాముఖ్యతను ప్రపంచమంతటా చాటిచెప్పాలనే సంకల్పంతో ముందుకు సాగడం ఎంతో సంతోషంగా వుందని పేర్కొన్నారు. ఈ సంస్థ మూడు పువ్వులు ,ఆరు కాయలుగా వెలిగిపోవాలని ఆకాంక్షించారు. ఈ సంస్థ గొప్ప ఆశయంతో ముందుకుపోవడం ఆనందంగా ఉందని రమణాచారి తెలిపారు.ఆయుర్వేద గొప్పతనం ప్రపంచమంతటా తెలియజేయడం కోసం ఈ సంస్థ నడుం బిగించడం గొప్ప విషయమని సినీ నటుడు నారా రోహిత్, శ్రీవిష్ణు తెలిపారు.

సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ డాక్టర్ రాజా రంజిత్ మాట్లాడుతూ.. అందరూ బాగుండాలి.. అందులో మనం ఉండాలి అనే నాన్న మాటల స్ఫూర్తితో ఆయన బాటలో నడుసున్నామని తెలిపారు. ఆయుర్వేదాన్ని ఇతర దేశాల్లో కూడా విస్తరించాలనే సంకల్పంతో ముందుకు వెళుతున్నానని చెప్పారు. తనకు తోడుగా వినయ్ ప్రోత్సాహంతో ఇండియాలో ఏల్చూరి స్టోర్స్‌తో పాటు, వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ బద్రినాథ్, సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ వినయ్, రూపేష్ ఫణి సాయిరాం, సురేందర్, మూర్తి, కూర విశ్వనాథ్, డా.జ్ఞానేశ్వరి, డా.వైదేహి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత : మంత్రి శ్రీనివాస్‌గౌడ్




హైదరాబాద్, నవంబర్ 15 తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ఆబ్కారీ, క్రీడా, పర్యాటక శాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. హైదరాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో బ్రహ్మకుమారిస్ స్పోర్ట్స్ కాంక్లేవ్‌కు సంబంధించిన వాల్ పోస్టర్ ఆవిష్కరణ, స్పోర్ట్స్ క్యాంపెయిన్ వెహికల్‌ను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నామని పేర్కొన్నారు.

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో క్రీడా మైదానం, 6వేల జనాభా గల గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో రెండు శాతం రిజర్వేషన్లు, ఉన్నత విద్య అభ్యసించేందుకు 0.5 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తున్నామన్నారు. ఇటీవల గుజరాత్‌లో జరిగిన జాతీయ క్రీడల్లో తెలంగాణ క్రీడాకారులు మూడో స్థానం సాధించి రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను పెంచారని అన్నారు.

స్పోర్ట్స్ కాంక్లేవ్ లో భాగంగా ఈనెల 15 నుంచి 22 వరకు బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో వివిధ క్రీడా అకాడమీలు, పాఠశాలల్లో 'బాడీ అండ్ మైండ్ ఫిట్ అండ్ ఫైండ్' అనే శీర్షికన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుండడం అభినందనీయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమారిస్ డైరెక్టర్ బీకే కులదీప్ దీదీ, స్టేట్ గాలరీ ఆఫ్ ఆర్ట్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి, స్పోర్ట్స్ కో - ఆర్డినేటర్లు సిస్టర్ వసంత, బ్రదర్ వంశీధర్ పాల్గొన్నారు.

# క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడంలో ఐక్య రాజ్య సమితి విఫలం

## -జీ 20 దేశాలు కలిసి కట్టుగా నిర్ణయాలు తీసుకోవాల్సిన
## -జీ 20 సదస్సు లో భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు

న్యూ డిల్లీ నవంబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఇండోనేషియా రాజధాని బాలిలో జీ 20 సదస్సు నేటి నుంచి ప్రారంభమైంది. ఈ సదస్సులో జీ 20 దేశాలకు చెందిన ముఖ్య నేతలు పాల్గొని కీలక అంశాలపై చర్చించనున్నారు. జీ 20 సమ్మిట్ కు భారత ప్రధాని నరేంద్ర మోదీ.. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్.. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్.. బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ సహా ఆయా దేశాధినేతలు హాజరయ్యారు.జీ 20 సదస్సులో పాల్గొనడానికి వచ్చిన ఇతర దేశాధినేతలకు ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడోడో ఘన స్వాగతం పలికారు. రెండ్రోజులపాటు జరిగే 20 సదస్సులో భాగంగా కరోనా నిర్మూలన.. రష్యా-ఉక్రెయిన్ వార్ ఎఫెక్ట్.. ఐరోపా సంక్షోభం.. ఇంధన భద్రత.. ఆహార భద్రత.. ఆర్థిక మాద్యం తదితర కీలక సమస్యలపై జీ 20 దేశాల నేతలు చర్చిస్తారు.

భారత ప్రధాని నరేంద్ర మోదీ జీ 20 వేదికగా పలు కీలక అంశాలపై సుదీర్ఘ ప్రసంగం చేశారు. కరోనా పరిస్థితులు.. రష్యా-ఉక్రెయిన్ వార్.. వాతావరణ పరిస్థితులు.. ఆహార భద్రత.. ఇంధన సమస్యల పరిష్కారానికి పలు సలహాలు.. సూచనలు చేశారు. కరోనా తర్వాత ప్రపంచాన్ని సరికొత్తగా సృష్టించే బాధ్యత జీ 20 దేశాలపై ఉందని స్పష్టం చేశారు.

రెండో ప్రపంచ యుద్ధం కారణంగా నాడు ప్రపంచంలో పెను మార్పులు.. విధ్వసం నెలకొందన్నారు. దీని తర్వాత నాటి ప్రపంచ నేతలు శాంతిని తిరిగి నెలకొల్పేందుకు ఎంతగానో కృషి చేశారని తెలిపారు. ఇప్పుడు మన వంతు వచ్చిందని మోదీ గుర్తు చేశారు. రష్యా-ఉక్రెయిన్ వార్ నేపథ్యంలో కాల్పుల విరమణ.. దౌత్యపరమైన మార్గాలు తిరిగి నెల్పేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఇంధన సమస్యలపై ప్రస్తావిస్తూ.. గ్యాస్ కొనుగోళ్లపై పశ్చిమ దేశాలు ఆంక్షలు.. పరిమితుల ను విధించవద్దని సూచించారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుందని.. ప్రపంచ ఎనర్జీ మార్కెట్లో స్థిరత్వాన్ని తీసుకు రావాల్సిన అవసరం ఉ ందన్నారు. పర్యావరణ పరిరక్షణ.. స్వచ్ఛ ఇంధనానికి భారత్ ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని మోదీ స్పష్టం చేశారు.నేడు ప్రపంచం ఆహారం.. ఆర్థిక మాద్యంతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటుందని వివరించారు. క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడంలో ఐక్య రాజ్య సమితి సైతం విఫలమవుతోందని మోదీ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో జీ 20 దేశాలు కలిసి కట్టుగా నిర్ణయాలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రధాని మోదీ సూచించారు.భారత్ ఎప్పుడు కూడా ప్రపంచ శాంతినే కోరుకుంటుందని మోదీ స్పష్టం చేశారు. శాంతి.. సామరస్యం.. భద్రతను పటిష్టం చేసుకునేందుకు జీ 20 దేశాలు గౌతమ బుద్ధుడు.. మహాత్మా గాంధీ చూపించిన మార్గంలో పయనించాలని సూచించారు. ఇక వచ్చే ఏడాది జీ20 సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది.ఈ నేపథ్యంలో ఈ సదస్సు ముగింపు వేడుకల్లో ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడోడో భారత్ కు జీ 20 అధ్యక్ష బాధ్యతలను అప్పగించనున్నారు. ఆ తర్వాత ప్రధాని మోదీ 20 దేశాల అధినేతలను వ్యక్తిగతంగా ఈ సదస్సుకు హాజరు కావాల్సిందిగా కోరనున్నారు.

# మకుటం లేని మహారాజు సూపర్ స్టార్ కృష్ణ : మంత్రి తలసాని



హైదరాబాద్, నవంబర్ 15 సూపర్ స్టార్ కృష్ణ మృతి పట్ల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సంతాపం వ్యక్తం చేశారు. నానక్ రామ్ గూడలోని ఆయన నివాసానికి వెళ్లి కృష్ణ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా ఎనలేని సేవలు అందించారని పేర్కొన్నారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో మకుటం లేని మహారాజుగా సూపర్ స్టార్ కృష్ణ వెలుగొందారని చెప్పారు. కృష్ణ మరణం చిత్ర పరిశ్రమకు తీరని లోటు అన్నారు. సింహాసనం, మోసగాళ్లకు మోసగాడు, గూఢచారి తదితర 340 కి పైగా చిత్రాలలో నటించి తన విలక్షణమైన నటనతో ప్రేక్షకుల అభిమానాన్ని పొందారని అన్నారు. 16 చిత్రాలకు దర్శకునిగా పనిచేశారని తెలిపారు. మంత్రితో పాటు ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కూర్మాచలం కూడా కృష్ణ పార్థీవ దేహం వద్ద నివాళులు అర్పించారు.

# టెన్త్ ఎగ్జామ్ ఫీజు స్వీకరణకు చివరి తేదీ నవంబర్ 24

హైదరాబాద్, నవంబర్ 15వచ్చే ఏడాది మార్చిలో నిర్వహించబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పరీక్ష ఫీజుల చెల్లింపునకు సంబంధించి షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ నెల 24వ తేదీ లోపు విద్యార్థులు ఫీజు చెల్లించాలని పేర్కొంది. రెగ్యులర్ విద్యార్థులతో పాటు గతంలో ఫెయిలైన విద్యార్థులు కూడా సంబంధిత పాఠశాలల్లో ఫీజు చెల్లించొచ్చు.

రూ. 50 ఆలస్య రుసుంతో డిసెంబర్ 5 వరకు, రూ. 200 ఆలస్య రుసుంతో 15 వరకు, రూ. 500 ఆలస్య రుసుంతో డిసెంబర్ 29వ తేదీ లోపు ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పించారు. ఇతర వివరాల కోసం హెడ్‌మాస్టర్లను సంప్రదించాలని సూచించారు. లేదా https://www.bse.telangana.gov.in వెబ్‌సైట్‌ను లాగిన్ అవొచ్చు.

# ఇండోనేశియాలోని బాలిలో భారతీయ సముదాయం మరియు ఫ్రెండ్స్ ఆఫ్ ఇండియాతో భేటీ అయిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 15:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇండోనేశియా లోని బాలి లో భారతీయ ప్రవాసులు మరియు ఫ్రెండ్స్ ఆఫ్ ఇండియా 8 వందల మంది కి పైగా సభికులతో 2022 నవంబర్ 15వ తేదీ న సమావేశమై, వారిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమాని కి ఇండోనేశియా నలు మూలల నుండి విభిన్న వర్గాల వారు పలువురు ఉత్సాహం గా తరలివచ్చారు.

ఇండోనేశియా కు మరియు భారతదేశాని కి మధ్య సన్నిహిత సాంస్కృతిక సంబంధాల ను గురించి మరియు నాగరకత సంబంధమైనటువంటి అంశాల ను గురించి ప్రధాన మంత్రి తన ప్రసంగం లో ప్రముఖం గా ప్రస్తావించారు. ఉభయ దేశాల మధ్య చిరకాలం గా కొనసాగుతున్నటువంటి సాంస్కృతికపరమైన మరియు వ్యాపారపరమైన సన్నిహితత్వాన్ని ప్రముఖం గా ప్రదర్శించే ప్రాచీన "బాలి జాతర" సంప్రదాయాన్ని గురించి ఆయన ప్రస్తావించారు. వివిధ రంగాల లో ఇండోనేశియా కు మరియు భారతదేశానికి మధ్య ఉన్నటువంటి సమానతల ను గురించి కూడా ఆయన నొక్కి చెప్పారు.

సముదాయం లోని సభ్యులు వారు వలసపోయిన దేశం లో కఠోర శ్రమ ద్వారాను, సమర్పణ భావం ద్వారాను విదేశాల లో భారతదేశం యొక్క స్థాయి ని, గౌరవాన్ని ఇనుమడింప చేస్తున్నందుకు గాను వారిని ప్రశంసించారు. భారతదేశం-ఇండోనేశియా సంబంధాల లో సకారాత్మక పురోగతి ని గురించి, అంతేకాకుండా ఆ సంబంధాన్ని బలపరచడం లో భారతీయ సముదాయం సభ్యులు పోషిస్తున్న కీలక పాత్ర ను గురించి కూడా ఆయన మాట్లాడారు.

భారతదేశం యొక్క వృద్ధి గాథ ను గురించి, భారతదేశం యొక్క కార్యసిద్ధుల ను గురించి మరియు డిజిటల్ టెక్నాలజీ, విత్త రంగం, ఆరోగ్యం, టెలికమ్యూనికేశన్స్ మరియు అంతరిక్షం వంటి వివిధ రంగాల లో భారతదేశం వేస్తున్న గొప్ప ముందంజల ను గురించి ప్రధాన మంత్రి వివరించారు. ప్రపంచం యొక్క రాజకీయ ఆకాంక్ష లు, ప్రపంచం యొక్క ఆర్థిక ఆకాంక్ష లు మరియు స్వయం సమృద్ధ భారతదేశం యొక్క దృష్టి కోణం అనేవి అభివృద్ధి విషయం లో భారతదేశం అనుసరిస్తున్న మార్గసూచి లో భాగం గా ఉన్నాయని, ఈ మార్గ సూచి ప్రపంచ హితం తాలూకు స్ఫూర్తి ని ఇముడ్చుకొందని కూడా ఆయ అన్నారు.

తదుపరి 'ప్రవాసీయ భారతీయ దివస్' సమ్మేళనం సంవత్సరం లో జనవరి 8వ తేదీ మొదలుకొని 10వ తేదీ వరకు మధ్య ప్రదేశ్ లోని ఇందౌర్ లో జరుగుతుందని, ఆ సమ్మేళనానికి హాజరు కావాలని, ఆ తరువాత గుజరాత్ లో నిర్వహించే గాలిపటాల ఉత్సవం లో కూడా పాల్గొనాలని సముదాయం సభ్యుల ను మరియు ఫ్రెండ్స్ ఆఫ్ ఇండియా ను ప్రధాన మంత్రి ఆహ్వానించారు.

# ఇండియా-ఇండోనేషియా మధ్య సాంస్కృతిక వారసత్వ సంబంధం ఉంది.. బాలి పర్యటనలో భారత ప్రధాని

న్యూఢిల్లీ, నవంబర్ 15:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవ్వాల (మంగళవారం)ఇండోనేషియా రాజధాని బాలిలో జరిగిన భారతీయ ప్రవాసుల ఔట్రీచ్ కార్యక్రమంలో ప్రసంగించారు. భారతదేశం, ఇండోనేషియా భాగస్వామ్య వారసత్వం.. సంస్కృతితో అనుసంధానంగా ఉన్నాయని.. మేము ఇప్పటికీ బాలితో పురాతన వాణిజ్య సంబంధాలను జరుపుకుంటామని ప్రధాని అన్నారు. 2018లో వచ్చిన భూకంపం వల్ల ఇండోనేషియా తీవ్రంగా నష్టపోయిందని. అప్పుడు తాము వెంటనే సముద్ర మైత్రి ఆపరేషన్ ప్రారంభించామని భారత ప్రధాని చెప్పారు. ఇక.. జి20 సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని రెండు రోజుల పర్యటన నిమిత్తం ఇండోనేషియాలోని బాలిలో ఉన్నారు. తన ప్రసంగంలో భారతదేశం, ఇండోనేషియా షేర్? చేసుకుంటున్న సంబంధాల గురించి సుదీర్ఘంగా మాట్లాడారు.

ఇక్కడ నుండి 1500 కిలోమీటర్ల దూరంలో ఉన్న భారతదేశంలోని కటక్‌లో బలి యాత్ర మహోత్సవం జరుగుతోంది. ? ఈ మహోత్సవం వేల సంవత్సరాల నాటి భారతదేశం-ఇండోనేషియా వాణిజ్య సంబంధాలకు సంబంధించి ఉంది కొన్ని నెలల క్రితం ఆగస్టు 15 న భారతదేశం 75 సంవత్సరాల స్వాతంత్య్రం జరుపుకుంది. ఇండోనేషియా స్వాతంత్య్ర దినోత్సవం భారతదేశం యొక్క రెండు రోజుల తర్వాత ? ఆగష్టు 17 న వస్తుంది. అయితే భారతదేశానికి రెండు సంవత్సరాల ముందు స్వాతంత్య్రం పొందడం ఇండోనేషియా అదృష్టం. ఇండోనేషియా నుండి భారతదేశం చాలా నేర్చుకోవచ్చు.. అన్నారు.

# బలవంతపు మతమార్పిడి తీవ్రమైన సమస్య.. దేశ భద్రతపై ప్రభావం: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, నవంబర్ 14: బలవంతపు మతమార్పిడి చాలా తీవ్రమైన సమస్య అని సుప్రీంకోర్టు పేర్కొంది. దేశ భద్రతపై ఇది ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో బలవంతపు మతమార్పిడులను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకునే చర్యల వివరాలను కోరింది. వారంలోగా స్పందించి దీనిపై అఫిడవిట్ దాఖలు చేయాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది.

బలవంతపు మతమార్పిడులను నేరంగా పరిగణించాలని ఢిల్లీ బీజేపీ నేత, న్యాయవాది అశ్విని కుమార్ ఉపాధ్యాయ్ డిమాండ్ చేశారు. బలవంతపు మతమార్పిడులను నిరోధించేందుకు ప్రత్యేక చట్టం చేయాలని లేదా భారత శిక్షాస్మృతిలో ఈ నేరాన్ని చేర్చాలని కోరుతూ సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. ఈ సమస్య ఏదో ఒక ప్రాంతానికి చెందినది కాదని, దేశమంతా ఈ సమస్య ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై సుప్రీంకోర్టు అత్యవసరంగా జోక్యం చేసుకోవాలని కోరారు.కాగా, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఎంఆర్ షా, హిమా కోహ్లీలతో కూడిన ధర్మాసనం ఈ పిల్‌పై సోమవారం విచారణ జరిపింది. 'బలవంతపు మత మార్పిడి చాలా తీవ్రమైన సమస్య. ఇది అంతిమంగా దేశ భద్రతతోపాటు పౌరుల మనస్సాక్షి, మత స్వేచ్ఛను ప్రభావితం చేస్తుంది' అని వ్యాఖ్యానించింది. బలవంతపు మతమార్పిడులను ఆపడానికి కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించింది. లేకపోతే చాలా క్లిష్ట పరిస్థితులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో బలవంతపు మతమార్పిడుల నిరోధానికి ఎలాంటి చర్యలు ప్రతిపాదిస్తారో చెప్పాలని కేంద్రాన్ని కోరింది. దీనిపై తదుపరి విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది.

# డిసెంబర్ నెలాఖరుకు పూర్తికావాలి!

హైదరాబాద్, నవంబర్ 15 ఆరాంఘర్ చౌరస్తా ? శంషాబాద్ ఎయిర్ పోర్ట్ మార్గంలో రోడ్డు అభివృద్ధి, విస్తరణ పనులను మరింత వేగవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లోని బీఆర్‌కేఆర్ భవన్‌లో ఆర్అండ్‌బీ, ట్రాన్స్‌కో, రెవెన్యూ, ఎండోమెంట్స్, వక్ఫ్‌బోర్డు తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రూ.283 కోట్ల వ్యయంతో 10 కిలోమీటర్ల మేర ఆరు లైన్ల రోడ్డు విస్తరణ, రెండు సర్వీస్ రోడ్ల పనులు చేపట్టారు. వీటితోపాటు, వ్యవసాయ విశ్వవిద్యాలయం, సాతంరాయి, ఎయిర్ పోర్ట్ ప్రవేశ మార్గాల వద్ద అండర్ పాస్‌లు, గగన్ పహాడ్ వద్ద ఫ్లై ఓవర్, శంషాబాద్ టౌన్‌లో ఎలివేటెడ్ కారిడార్‌ల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. ఇందులో భాగంగా సీఎం కేసీఆర్ ఆదేశాలతో రోడ్డు విస్తరణ పనుల పురోగతిపై సీఎస్ చర్చించారు.ఈ సందర్భంగా సోమేశ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులతో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రోడ్డు విస్తరణకు అడ్డంకిగా ఉన్న విషయాలపై ప్రజాప్రతినిధులతో వెంటనే సమావేశం నిర్వహించాలని చెప్పారు. ఈ ఏడాది డిసెంబర్ నెలాఖరులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిర్వహణ కోసం పోలీస్ శాఖ సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. రోడ్డు విస్తరణ పనుల పురోగతిపై తానే స్వయంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని సీఎస్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ కార్యదర్శి అనిల్‌కుమార్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, వక్ఫ్‌బోర్డు కార్యనిర్వహణ అధికారి షానవాజ్ ఖాసీమ్, విద్యుత్ శాఖ డైరెక్టర్ శ్రీనివాస్ రావు, కేంద్ర ప్రభుత్వ రహదారుల శాఖ ప్రాంతీయ అధికారి ఖుషావా, ట్రాన్స్‌కో డైరెక్టర్ జగత్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధర్మారెడ్డి, రాజేంద్రనగర్ ఆర్డీవో చంద్రకళ, శంషాబాద్ ఏసీపీ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ స్టార్ కృష్ణకు ఘన నివాళులు

## చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో సూపర్ స్టార్ కృష్ణకు ఘన నివాళులు అర్పించారు..



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 15: (నేటినిజం ప్రతినిధి): సూపర్ స్టార్ కృష్ణ హఠాత్ మరణంతో చందుర్తి బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన శ్రద్ధాంజలి కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై సూపర్ స్టార్ కృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. ముందస్తుగా సూపర్ స్టార్ కృష్ణకు రెండు నిమిషాలు మౌనం పాటించారు... సూపర్ స్టార్ కృష్ణ మరణం సినీ ఇండస్ట్రీకే కాదు తెలుగు రాష్ట్రాల సినీ అభిమానులకు తీరని లోటని అన్నారు.. సుమారు 350 పైగా చిత్రాల్లో నటించిన సూపర్ స్టార్ కృష్ణ... అల్లూరి సీతారామరాజు సినిమా చరిత్రలో నిలిచిపోయే చిత్రమని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, ఎంపీటీసీ పులి సత్యం రేణుక, మాజీ సర్పంచ్ గొట్టే ప్రభాకర్, చందుర్తి స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ అజ్జు తో పాటు దెబ్బటి వెంకటేష్, డాక్టర్ రాజలింగం, చిలుక దేవరాజం, కత్తి తిరుపతి, పిట్టల బాబు, జయారం లక్ష్మణరావు, బుర్ర వెంకట్ గౌడ్, గుగ్గిళ్ళ గంగాధర్ గౌడ్, బత్తుల ప్రసాద్, గంద్ర ప్రకాష్ రావు, బత్తుల శ్యామ్, బత్తుల అనిల్, కత్తి పరిచయ గౌడ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు..

# సున్ని మర్కజీ మిలాద్ కమిటీ ఉపాధ్యక్షుడికి పరామర్శ



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 15: (నేటినిజం ప్రతినిధి): సున్ని మర్కజి మిలాద్ కమిటీ ఉపాధ్యక్షుడు సోహెల్ రజ్వినీ, మంగళవారం ఎంఐఎం నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ తో పాటు, సున్ని మర్కజీ మిలాద్ కమిటీ అధ్యక్షుడు హఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాదిరిలు, సోహైల్ నివాసంలో పరామర్శించారు. గత రెండు రోజుల క్రితం సవారన్ మొహాళ్ల లో ముస్లిం స్మశాన వాటిక వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సోహెల్ రజ్వి తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో సోహెల్ రజ్విని పరామర్శించారు.

# నాలుగు రోజుల్లో లబ్ధిదారుల జాబితా ఇవ్వండి

హైదరాబాద్, నవంబర్ 15దళితబంధు రెండో విడత అర్హుల లబ్ధిదారుల వివరాలను నాలుగు రోజుల్లో అందజేయాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎమ్మెల్యేలకు సూచించారు. సోమవారం మాసాబ్ ట్యాంక్‌లోని తన కార్యాలయంలో నగర ఎమ్మెల్యేలు, అధికారులతో దళిత బంధు, ఆసరా పెన్షన్‌లపై హోంమంత్రి మహమూద్ అలీతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ మొదటి విడతలో 1484 మంది అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. రెండో విడతలో ఒకో నియోజకవర్గం పరిధిలో ప్రస్తుతం 500 చొప్పున అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు చెప్పారు. నాలుగు రోజుల్లో అర్హులైన వారి దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందించేలా చూడాలని ఎమ్మెల్యేలను మంత్రి కోరారు. లబ్ధిదారులకు ఆసక్తి కలిగిన రంగాల్లో అవసరమైన శిక్షణను అందించేందుకు కూడా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నదని చెప్పారు. లబ్ధిదారుల వివరాలు, యూనిట్లు తదితర సమాచారంతో నియోజకవర్గాల వారీగా ప్రత్యేకంగా నివేదికలను రూపొందించి ఎమ్మెల్యేలకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేశ్‌ను మంత్రి ఆదేశించారు.

ఆసరా పెన్షన్ గుర్తింపు కార్డుల పంపిణీని వారం రోజుల్లో పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను మంత్రి శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. ప్రభుత్వం ఆగస్టు 15న హైదరాబాద్ జిల్లాకు 80,824 నూతన పెన్షన్‌లను మంజూరు చేసిందని చెప్పారు. అయితే ఇప్పటి వరకు 74,231 గుర్తింపు కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు వివరించారు. మిగిలిన 5933 గుర్తింపు కార్డుల పంపిణీని వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ప్రభాకర్ రావు, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, సాయన్న, కౌసర్ మొయినుద్దీన్, మౌజం ఖాన్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతరెడ్డి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేశ్, ఆర్డీఓలు వసంత, వెంకటేశ్వరరావు, పలువురు తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

# నిర్మాణ మరియు సర్వేయింగ్ ప్రొఫెషనల్స్ కోసం ప్రపంచంలో మొట్టమొదటి టిల్ట్ -కాంపెన్‌సేటెడ్ టోటల్ స్టేషన్ పోల్ సొల్యూషన్- ఏపీ20 ఆటోపోల్‌ను విడుదల చేసిన హెక్సాగాన్ ఇండియా



హైదరాబాద్, నవంబర్ 15హెగ్జాగాన్ ఇండియా నేడు లీకా ఏపీ 20 ఆటోపోల్‌ను పరిచయం చేస్తున్నట్లు వెల్లడించింది. ఆటోమేటెడ్ టోటల్ సొల్యూషన్స్ కోసం వినూత్నమైన పరిష్కారమిది. ఇది ఉత్పాదకతను మరో స్థాయికి టిల్ట్ కాంపెన్‌సేషన్, ఆటోమేటిక్ పోల్ హైట్ రీడింగ్స్, వినూత్నమైన టార్గెట్ గుర్తింపును అందించింది. ఈ నూతనలీకా ఏపీ 20ఆటోపోల్ ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగిన జియోస్మార్ట్ ఇండియా 2022 సదస్సు వద్ద జరిగింది.ఈ కార్యక్రమంలో హెక్జాగాన్ ఇండియా అధ్యక్షులు ప్రమోద్ కౌశిక్ ; మార్కెటింగ్ అండ్ సేల్స్ ఎక్సెలెన్స్ మనోజ్ శర్మ ; సేల్స్ డైరెక్టర్?జియోసిస్టమ్స్ పంకజ్ గుప్తా ; ఎస్ఐజీ సేల్స్ డైరెక్టర్ పరేష్ త్రివేదీ తదితరులు పాల్గొన్నారు.హెక్జాగాన్ ఇండియా అధ్యక్షులు ప్రమోద్ కౌశిక్ మాట్లాడుతూ "టైమ్ షెడ్యూల్ అసలు ఖాళీ లేకుండటం, ఖచ్చితమైన డాటాకు అంచనాలు పెరగడం, బడ్జెట్ అవరోధాలు వంటి సర్వేయర్లు, నిర్మాణ రంగ నిపుణులపై ఒత్తిడి పెంచుతున్నాయి. ఏపీ20 ఆటో పోల్ గేమ్ ఛేంజర్‌గా నిలువనుంది. ఎందుకంటే పలు సవాళ్లకు ఇది తగిన పరిష్కారాలను చూపుతుంది. దీని యొక్క ఆటోమేటిక్ పోల్ హైట్ రీడింగ్స్, టిల్ట్ కాంపెన్‌సేషన్ పరిశ్రమలో వినూత్నం" అని అన్నారు.హెగ్జాకాన్ ఇండియా మార్కెటింగ్ అండ్ సేల్స్ ఎక్సలెన్స్ డైరెక్టర్ మనోజ్ శర్మ మాట్లాడుతూ "ఒకేసారి ఏపీ20 ఫంక్షనాలిటీలను వినియోగిస్తే, ఆపరేటర్లు పాయింట్లను వేగంగా మరియు సురక్షితంగా కన్‌స్ట్రక్షన్ సైట్లలో పాయింట్లను గుణించగలరు. అంతేకాకుండా అతి క్లిష్టమైన వాతావరణ పరిస్థితులలో సైతం వీటిని గుణించవచ్చు" అని అన్నారు.

# తెలంగాణలో క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత : మంత్రి శ్రీనివాస్‌గౌడ్




హైదరాబాద్, నవంబర్ 15 తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ఆబ్కారీ, క్రీడా, పర్యాటక శాఖ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. హైదరాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో బ్రహ్మకుమారిస్ స్పోర్ట్స్ కాంక్లేవ్‌కు సంబంధించిన వాల్ పోస్టర్ ఆవిష్కరణ, స్పోర్ట్స్ క్యాంపెయిన్ వెహికల్‌ను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నామని పేర్కొన్నారు.

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో క్రీడా మైదానం, 6వేల జనాభా గల గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో రెండు శాతం రిజర్వేషన్లు, ఉన్నత విద్య అభ్యసించేందుకు 0.5 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తున్నామన్నారు. ఇటీవల గుజరాత్‌లో జరిగిన జాతీయ క్రీడల్లో తెలంగాణ క్రీడాకారులు మూడో స్థానం సాధించి రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను పెంచారని అన్నారు.

స్పోర్ట్స్ కాంక్లేవ్ లో భాగంగా ఈనెల 15 నుంచి 22 వరకు బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో వివిధ క్రీడా అకాడమీలు, పాఠశాలల్లో 'బాడీ అండ్ మైండ్ - ఫిట్ అండ్ ఫైండ్' అనే శీర్షికన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుండడం అభినందనీయమని అన్నారు

. ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమారిస్ డైరెక్టర్ బీకే కులదీప్ దీదీ, స్టేట్ గాలరీ ఆఫ్ ఆర్ట్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి, స్పోర్ట్స్ కో ? ఆర్డినేటర్లు సిస్టర్ వసంత, బ్రదర్ వంశీధర్ పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశాలు.. మంత్రి బొత్స సత్యనారాయణ

అమరావతి: నవంబర్ 15:రాష్ట్రంలోని వివిధ డిగ్రీ కళాశాలల్లో ఈ విద్యా సంవత్సరంలో గతంలో ఎన్నడూ లేనట్లు రికార్డు స్థాయిలో విద్యార్థుల అడ్మిషన్లు జరిగాయని విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. ఈ ఏడాది ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం ఉత్తీర్ణులైన 3,37,987 మంది విద్యార్థుల్లో దాదాపు 3,15,600 మంది విద్యార్థులు వివిధ కోర్సుల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రవేశం పొందారని ఆయన పేర్కొన్నారు.

డిగ్రీ కోర్సుల అడ్మిషన్ల ప్రక్రియపై ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొ.హేమచంద్రా రెడ్డిలతో విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం నాడు సమీక్ష జరిపారు. గతంలో కంటే డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు పడిపోయాయంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు.

ప్రస్తుత విద్యా సంత్సరంలో ఉత్తీర్ణులైన 3,37,987 మంది విద్యార్థుల్లో దాదాపు 3,15,600 మంది (93.38 శాతం) విద్యార్థులు వివిధ కోర్సుల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రవేశం పొందారని ఆయన పేర్కొన్నారు.

ఈ విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారిలో కేవలం 22 వేల పైచిలుకు విద్యార్థులు మాత్రమే ఉన్నత చదువుల్లో ప్రవేశం పొందలేదన్నారు.

ఈ ఏడాదిలో ఇంతవరకు ఇంజనీరింగ్ కోర్సుల్లో 1.20 లక్షల మంది, ఫార్మసీ లో 12 వేల మంది, వ్యవసాయం- ఆక్వాకల్చర్‌లో 5 వేల మంది తోపాటు, మెడికల్ ఉ నర్సింగ్ కోర్సుల్లో 15 వేల మంది అడ్మిషన్లు పొందారని ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. అలాగే వివిధ డిగ్రీ కోర్సుల్లో 1.48 లక్షల మంది ఐఐటి, ఎన్ఐటి వంటి కోర్సుల్లో 5600 మంది ఇతర రాష్ట్రాల్లో మరో 10 వేల మంది ప్రవేశాలు పొందారన్నారు.

ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారిలో అత్యధిక శాతం పై చదువులకు ప్రవేశాలు పొందడం మంచి పరిణామమని మంత్రి పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో మరో డ్రగ్స్ ముఠా అరెస్ట్

హైదరాబాద్, నవంబర్ 15 రాష్ట్రంలో డ్రగ్స్ కట్టడికి తెలంగాణ పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో డ్రగ్స్‌ను నివారించేందుకు పోలీసులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. తాజాగా జరిపిన తనిఖీల్లో మరో డ్రగ్స్ ముఠాను నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ అధికారులు అరెస్టు చేశారు.

బెంగళూరు కేంద్రంగా నడుస్తున్న డ్రగ్స్ అక్రమ రవాణా ముఠాలో ఇద్దరిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. సూడాన్ జాతీయుడితో పాటు మరో డ్రగ్ పెడ్లర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ ఇద్దరు నిందితుల నుంచి రూ. 2 లక్షల విలువ చేసే ఎండీఎంఏ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను ఫలక్‌నూమా పోలీసు స్టేషన్‌లో మీడియా ముందు ప్రవేశపెట్టారు.

# నిజామాబాద్ జిల్లాలో చిన్నారి కిడ్నాప్ కలకలం..

నిజామాబాద్, నవంబర్ 15:నిజామాబాద్ జిల్లాలో కిడ్నాప్ కలకలం సృష్టించింది. బోధన్?లో ఎనిమిది నెలల చిన్నారిని ఇద్దరు మహిళలు ఎత్తుకెళ్లినట్లు సమాచారం. చిన్నారి తల్లి లక్ష్మి పోలీసులను ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో కిడ్నాప్ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పక్కా ప్రణాళిక ప్రకారం చిన్నారిని ఎత్తుకెళ్లిన దుండగులు రూ.30వేలకు విక్రయించినట్లు గుర్తించారు. అనంతరం చిన్నారిని క్షేమంగా తల్లికి అప్పగించారు. పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# టికెట్ ధరలను పెంచనున్న మెట్రో.. 25 నుంచి 30 రూపాయలు పెరిగే చాన్స్

హైదరాబాద్, నవంబర్ 15చార్జీలు పెంచేందుకు హైదారాబాద్ మెట్రో సిద్ధమైంది. టికెట్ చార్జీలను 25 నుంచి 30 రూపాయల దాకా పెంచేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. వచ్చే జనవరి నుంచి పెంచిన చార్జీలు అమలు చేయాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. చార్జీల పెంపుపై నియమించిన ఫెయిర్ ఫిక్సేషన్ కమిటీ ఈమేరకు ఓ నివేదికను మెట్రో యాజమాన్యానికి అందించింది. చార్జీల పెంపునకు బదులు మాల్స్ నిర్మాణం, స్థలాల లీజు వంటి ఇతర ఆదాయ మార్గాలపై దృష్టి పెట్టాలని ఆ నివేదికలో సూచించినప్పటికీ.. చార్జీల పెంపునకే మెట్రో మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది.

# ప్రభుత్వ జోక్యంపై వెయ్యిన్నొక్క ఉదాహరణలు చెబుతా: కేరళ గవర్నర్




తిరువనంతపురం, నవంబర్ 15: కేరళ ప్రభుత్వం, ఆ రాష్ట్ర గవర్నర్ ఆరిఫ్ మహ్మద్‌ఖాన్ మధ్య వివాదం చినికిచినికి గాలివానలా మారుతున్నది. గవర్నర్‌కు తెలుపకుండా కేరళ ప్రభుత్వం తొమ్మిది యూనివర్సిటీలకు వైస్ ఛాన్సెలర్‌లను నియమించడంతో వివాదం మొదలైంది. అక్రమంగా నియమితులైన ఆ వీసీలు తక్షణమే రాజీనామా చేయాలని గవర్నర్ ఆదేశించారు. దాంతో ఆ వీసీలు కోర్టుకు వెళ్లారు.

ఈ పరిణామాల నేపథ్యంలో గవర్నర్ ఆరిఫ్ మహ్మద్‌ఖాన్ ప్రభుత్వ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారని కేరళ ప్రభుత్వం విమర్శిస్తున్నది. అయితే, కేరళ సర్కారు విమర్శలపై గవర్నర్ స్పందించారు. యూనివర్సిటీలను నడిపే బాధ్యత ఛాన్సెలర్ అయిన గవర్నర్‌పై ఉంటుందని, ప్రజలు ఎన్నుకున్న నాయకులు ప్రభుత్వాన్ని నడుపుతారని చెప్పారు.ప్రభుత్వ వ్యవహారాల్లో తాను జోక్యం చేసుకుంటున్నానని ఆరోపిస్తున్న ప్రభుత్వం.. తాను ఎక్కడ జోక్యం చేసుకున్నాననో ఒక్క ఉదాహరణ చెప్పాలని గవర్నర్ డిమాండ్ చేశారు. ఒక్క ఉదాహరణ చూపించినా తాను తక్షణమే గవర్నర్ పదవికి రాజీనామా చేస్తానని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ప్రభుత్వం యూనివర్సిటీల వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటుందనడానికి తాను వెయ్యిన్నొక్క (1,001) ఉదాహరణలు చెబుతానని అన్నారు.

# 'కళ'వాడుతున్న గన్నవరం విమానాశ్రయం.. పేరుకే అంతర్జాతీయం.. తగ్గుతున్న సర్వీసులు

అమరావతి: నవంబర్ 15: ఒక వెలుగు వెలిగిన గన్నవరం విమానాశ్రయం ఇప్పుడు 'కళ'వాడుతోంది. అంతర్జాతీయ విమానాశ్రయ హోదాను దక్కించుకున్నప్పటికీ, ఆమేర సర్వీసులు ఏమాత్రం నడవని పరిస్థితి నెలకొన్నది. పేరుకు ఒకట్రెండు అంతర్జాతీయ సర్వీసులు ?. అది కూడా అడపాదడపా మాత్రమే నడుస్తూ ఉన్నాయి. స్థాయికి తగ్గ సర్వీసులు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాన్ని చవిచూస్తున్నారు. గతంలో సింగపూర్‌తో పాటు అరబ్ దేశాలకు గన్నవరం విమానాశ్రయం నుంచి సర్వీసులు నేరుగా నడిచేవి. దీంతో విదేశాలకు వెళ్లే ప్రయాణీకులు నేరుగా ప్రయాణించే వెలుసుబాటు కలిగింది. ఆతర్వాత పరిణామాల్లో అంతర్జాతీయ సర్వీసులు పూర్తిగా నిలిచిపోయాయి.

అయితే తాజాగా షార్జాకు ఒక సర్వీసును విమానాయాన సంస్థ ప్రారంభించింది. ఈ సర్వీస్ కూడా కేవలం వారంలో రెండ్రోజులు మాత్రమే నడవనుంది. ఇదే సమయంలో కువైట్ నుంచి ఒక ఎరైవల్ ఫ్లైట్ మాత్రమే గన్నవరం విమానాశ్రయానికి వారంలో ఒక్కసారి వస్తుంది. గతంలో వారానికి ఐదు సర్వీసులు నడిస్తే ఇప్పుడు వారానికి రెండు విమానాలు మాత్రమే నడుస్తున్నాయి. అంతర్జాతీయ సర్వీసులపై విమానాశ్రయ అధికారులు పూర్తి దృష్టి పెట్టకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందన్న విమర్శలు ఉన్నాయి. అంతర్జాతీయ సర్వీసులకు అవసరమైన అన్ని హంగులు, వసతులు ఉన్నప్పటికీ విమానాలను అందుబాటులోకి తేకపోవడం వల్ల పొరుగురాష్ట్రాలకు వెళ్లి అక్కడి నుంచి రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సింగపూర్, అరబ్ దేశాలతో పాటు మలేషియా, బ్యాంకాక్‌లకు సర్వీసులు నడిపినట్లయితే విమానయాన సంస్థకు ఆదాయం సమకూరడంతో పాటు మరిన్ని ఎయిర్‌వేస్ సంస్థలు తమ సర్వీసులు నడిపేందుకు ముందుకు వస్తాయని ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, విమానయాన సంస్థ దీనిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆసిఫాబాద్ జిల్లాలో పులి దాడి.. రైతు మృతి

ఆసిఫాబాద్, నవంబర్ 15: కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా లో విషాదం చోటు చేసుకుంది. పత్తి పంట వద్దకు వెళ్లిన రైతుపై పులి దాడి చేయడంతో ఓ రైతు అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని గోందాపూర్ గ్రామంలో ఫారెస్టు, పంచాయతీ అధికారులు, గ్రామానికి చెందిన కమిటీ సభ్యులు, పలువురు రైతులు పోడు భూముల సర్వే కోసం వెళ్లారు.

పోడు భూముల సర్వే కోసం అధికారులు తన చేనుకు వస్తున్నారని భావించిన చౌపాన్ గూడ గ్రామపంచాయతీ పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన సిడాం భీం (69) అనే రైతు కూడా వారి వెంట వెళ్లారు.

పక్కనే తన సొంత పొలంలో వేసిన పత్తిపంటను చూసేందుకు పొలంలోకి వెళ్లగా అక్కడే మాటు వేసిన పులి ఒక్కసారిగా అతడిపై దాడి చేయడంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అటవీ, పోలీసు అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు.

# శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



తిరుమల, నవంబర్ 15: (నేటినిజం ప్రతినిధి): తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తిక బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, శుద్ధి నిర్వహించారు. ఉదయం 6 నుంచి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు.

అనంతరం నామకోపు, శ్రీచూర్ణంతో పాటు పలు సుగంధ ద్రవ్యాలు కలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. ఈ కారణంగా కల్యాణోత్సవం, ఊంజల్‌సేవను రద్దు చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి, జేఈవో వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

**20 నుంచి బ్రహ్మోత్సవాలు**

శ్రీ పద్మావతి అమ్మవారి కార్తి క బ్రహ్మోత్సవాలు ఈనెల 20 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇందుకోసం 19వ తేదీన ఉదయం లక్షకుంకుమార్చన, సాయంత్రం అంకురార్పణ నిర్వహిస్తామని తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, రాత్రి 7 నుంచి9 గంటల వరకు ఆలయ మాడ వీధుల్లో వాహనసేవలు జరుగనున్నాయని టీటీడీ అధికారులు తెలిపారు.

# 13 మంది ఆటగాళ్లను వదులుకున్న ముంబై ఇండియన్స్




న్యూఢిల్లీ, నవంబర్ 15:ఇండియన్ ప్రీమియర్ లీగ్ 16వ సీజన్ త్వరలోనే మొదలుకానుంది. ఆటగాళ్లను అట్టిపెట్టుకునేందుకు నవంబర్ 15 ఆఖరు తేదీ కావడంతో ఇప్పటికే చాలా జట్లు కొందరు ఆటగాళ్లను వదులుకున్నాయి. మరికొన్ని జట్లు ఒప్పందం ద్వారా కొందరిని ఇతర జట్లకు అమ్మేశాయి.

ఈ నేపథ్యంలో ముంబై ఇండియన్స్ 13 మంది ఆటగాళ్లను వదులుకుంది. తమ ట్విట్టర్‌లో ఖాతాలో వదులుకున్న ఆటగాళ్ల ఫొటోల్నిపెట్టింది.

ఐపీఎల్ సీజన్‌లో ముంబై జట్టు ఇంతమందిని తొలగించడం ఇదే మొదటిసారి. వేలంలో ఈ ఫ్రాంఛైజీ 13మంది కొత్త ఆటగాళ్లను కొనుగోలు చేయనుంది. వీళ్లలో ముగ్గురు విదేశీ ఆటగాళ్లు ఉండనున్నారు. వేలంలో ముంబై ఇండియన్స్ ఫ్రాంఛైజీ రూ.20.55 కోట్ల ఖర్చు చేయనుంది.

ముంబై జట్టు వదులుకున్న ఆటగాళ్ల జాబితాలో.. కీరన్ పోలార్డ్, అన్‌మోల్ ప్రీత్ సింగ్, ఆర్యన్ జుయల్, బసిల్ థంపి, మయాంక్ మార్కండే, మురుగన్ అశ్విన్, రాహుల్ బుద్ధి, సంజయ్ యాదవ్, రిలే మెరిడిత్, టైమల్ మిల్స్, డానియెల్ సామ్స్, ఫాబియన్ అల్లెన్, జయదేవ్ ఉనద్కత్ ఉన్నారు.

పోయిన ఏడాది ఐపీఎల్ సీజన్‌లో ముంబూ ఇండియన్స్ దారుణ ప్రదర్శనతో టోర్నీ నుంచి నిష్క్రమించింది. దాంతో, యాజమాన్యం జట్టు కూర్పు మీద దృష్టిపెట్టింది. అందులో భాగంగానే పలువురు ఆటగాళ్లను వదులుకునేందుకు సిద్ధమైంది. ఐపీఎల్ విజేతగా నిలిచిన ముంబై వచ్చే సీజన్‌లో మెరుగైన ప్రదర్శన చేయాలని భావిస్తోంది.

# క్లౌడ్ పై జీఐఎస్ అందిస్తున్న ఇస్రీ (ESRI)

హైదరాబాద్, నవంబర్ 15జీఐఎస్ వినియోగదారులకు స్కేలబిలిటీ, విశ్వసనీయత మరియు మెరుగైన సామర్థ్యంను జీఐఎస్ వినియోగదారులకు అందించడం లక్ష్యంగా చేసుకుందిహైదరాబాద్, నవంబర్ 15, 2022 : దేశంలో సుప్రసిద్ధ జియోగ్రాఫిక్ ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్ (జీఐఎస్) సాఫ్ట్‌వేర్ మరియు సేవల ప్రదాత ఇస్రీ ఇండియా నేడు తమ ఇండో ఆర్క్‌జీఐఎస్ ఆఫరింగ్స్‌ను ఇండియన్ పబ్లిక్ క్లౌడ్స్‌తో పాటుగా సేవలను అందిస్తుంది. సంస్థలు ఇప్పుడు క్లౌడ్ మౌలిక వసతులు, ఇండో ఆర్క్ జీఐఎస్ ప్రో మరియు ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్ మరియు నిర్వహణ సేవలను ఇస్రీ ఇండియా నుంచి పొందవచ్చు. ఇది క్లిష్టతను తొలగించడంతో పాటుగా వారి ఎంటర్‌ప్రైజ్ జీఐఎస్ ప్రయాణాన్ని వేగవంతం చేస్తుంది. ఇండో ఆర్క్ జీఐఎస్ సిస్టమ్‌ను వేగంగా స్వీకరించడానికి, సులభంగా విస్తరించడానికి ఇది ఇప్పటికే ఉన్న ఆన్ ప్రిమైజ్ జియోస్పేషియల్ మౌలిక సదుపాయాలను క్లౌడ్‌కు సులభంగా తరలించడానికి ప్రస్తుతం వీలు కల్పిస్తుంది.ఈ సందర్భంగా ఇస్రీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అగేంద్ర కుమార్ మాట్లాడుతూ " గత కొద్ది సంవత్సరాలుగా జీఐఎస్ పర్యావరణ వ్యవస్థ గణనీయంగా అభివృద్ధి చేస్తుంది. మా క్లౌడ్ కార్యకలాపాలు విస్తరించడమనేది మా వినియోగదారులకు అందించే అనుభవాల నాణ్యతను మెరుగుపరచడానికి మరో అవకాశంగా మేము భావిస్తున్నాము. క్లౌడ్‌పై ఇండో ఆర్క్‌జీఐఎస్ అనేది తక్కువ ధరలో తాజా సాంకేతికతలను అధిక వినియోగంతో కస్టమర్‌లను శక్తివంతం చేసే వాగ్దానంలో అందిస్తుంది. ఆధారపడతగిన, సురక్షిత, చురుకైన మరియు తక్కువ ఖర్చుతో కూడిన మౌలిక సదుపాయాలను అందించడమే లక్ష్యం" అని అన్నారు.ఇండోఆర్క్‌జీఐఎస్ క్లౌడ్ ఇప్పుడు లొకేషన్ ఆధారిత పరిజ్ఞానం అందించడంతో పాటుగా సృజనాత్మక ఉపకరణాలు అయినటువంటి ప్రిడిక్టివ్ ఎనలిటిక్స్, ఏఐ/ఎంఎల్, ఇంటిగ్రేషన్ మరియు ఇతర అధునాతన మ్యాపింగ్ ఉపకరణాలను అందిస్తుంది. ఇది సంస్థలకు అనువైన, సులభంగా అమలు చేయగల పద్ధతిలో లొకేషన్ యొక్క శక్తిని గ్రహించడంలో మరియు బిజినెస్ ఆర్ఓఐ వృద్ధి చేయడంలో తోడ్పడుతుం




Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.